
గురువారం 17, ఏప్రిల్ 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## త్వరలో నంది అవార్డులు, నాటకోత్సవాలు

- నాటక రంగానికి పూర్వవైభవం తీసుకువస్తాం
- అవార్డుల ఎంపికలో పారదర్శకతకు పెద్దపీట
- నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు సన్నాహాలు
- మంత్రి కందుల దుర్గేష్


11

# పునర్నిర్మాణానికి అండనివ్వడి

- రాష్ట్రానికి దండిగా నిధుల అవసరం ఉంది
- సాయం చేసి నిలబెడితే... రేపటి విజయాల్లో కీలకమవుతాం
- స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతమిచ్చే బాధ్యత మీదే
- 16వ ఆర్థిక సంఘాన్ని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- గతంలో ఆగిన కేంద్ర పథకాలను పునరుద్ధరించామని నివేదిక
- 16వ ఆర్థిక సంఘానికి స్వయంగా స్వాగతం పలికిన సీఎం
- రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు
- రాజధాని విషయంలో ప్రభుత్వ ఆలోచనలతో వీడియో ప్రదర్శన
- ఏపీ వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంస...
- ప్రధానికి వివరించారా? అని ఆరా తీసిన పనగారియా



- వివరాలు 2,3,4లో...



రాష్ట్రంలో 16వ ఆర్థిక సంఘం పర్యటన సందర్భంగా విజయవాడ బెర్మ్ పార్కులో ఆర్థిక శాఖ ఇచ్చిన విందులో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తున్న సీఎం చంద్రబాబు



# చంద్రబాబు దార్శనికుడు!

క్రియాశీల, ఆచరణాత్మక నాయకుడు కూడా

రాష్ట్రానికి ఏంకావాలో స్పష్టంగా అడిగారు..

అద్భుతమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్

నిధుల సిఫార్సులపై ఉదారంగానే వ్యవహరిస్తాం

పన్ను వాటాల్లో రాష్ట్రాలకు 41 శాతం

ఇదీ.. 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు

త్వరలోనే 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు

మీడియా సమావేశంలో అరవింద్ పనగారియా

5

# ఐటీరంగం గేమ్‌ఛేంజర్ టీసీఎస్

7

మంత్రి నారా లోకేష్ కృషితో ఐటీ హబ్‌గా విశాఖ

20లక్షల ఉద్యోగాల కల్పనలో ఒక మైలురాయి



# 2న ప్రధాని మోదీ రాక

- అమరావతి పర్యటన ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష
- పీ-4 ప్రారంభించిన ప్రాంతంలోనే వేదిక
- అమరావతి రాజధాని పనులు పునఃప్రారంభం
- ఏర్పాట్లను సమీక్షించనున్న మంత్రుల బృందం
- ప్రధాని పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

7



# అమరావతి రైతుల్లో ఎలాంటి ఆందోళన వద్దు

రాజధానిపై కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారు

పరిశ్రమలు వస్తేనే భూముల ధరలు పెరుగుతాయి

అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు సీఎం ఆలోచన

విదేశీ ప్రతినిధులు రావాలంటే ఎయిర్‌పోర్ట్ అవసరం

పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ

10

# ఏపీకి కేంద్రం వాటా పెంచండి

రాజధానిలేని రాష్ట్రంగా గుర్తించాలి

రెవిన్యూ లోటునూ పరిగణించాలి

విద్య, వైద్యానికి సెక్టార్లవారీ గ్రాంట్స్

16వ ఫైనాన్స్ కమిషన్‌కు తెదేపా వినతి

ఇతోధికంగా నిధులివ్వండి: జనసేన

పార్టీల అభిప్రాయాలు తీసుకున్న ఫైనాన్స్ కమిషన్

5

## వికసిత్ భారత్‌లో గ్రామీణాంధ్రప్రదేశ్ కీలకం

పంచాయతీల స్వయం ప్రతిపత్తి లక్ష్యంగా ముందుకు

పర్యావరణ హితంగా గ్రామాల్లో ఆర్థిక వృద్ధికి కృషి

పంచాయతీరాజ్‌కు ఆర్థిక సంఘం సహకారం అవసరం

16వ ఆర్థిక సంఘం సమావేశంలో పవన్‌కళ్యాణ్

8

# పునర్నిర్మాణానికి అండనివ్వండి

- రాష్ట్రానికి దండిగా నిధుల అవసరం ఉంది
- సాయం చేసి నిలబెడితే... రేపటి విజయాల్లో కీలకమవుతాం
- స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతమిచ్చే బాధ్యత మీదే
- 16వ ఆర్థిక సంఘాన్ని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- గతంలో ఆగిన కేంద్ర పథకాలను పునరుద్ధరించామని నివేదిక
- 16వ ఆర్థిక సంఘానికి స్వయంగా స్వాగతం పలికిన సీఎం
- రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు
- రాజధాని విషయంలో ప్రభుత్వ ఆలోచనలతో వీడియో ప్రదర్శన
- ఏపీ వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంస...
- ప్రధానికి వివరించారా? అని ఆరా తీసిన పనగారియా




అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని సీఎం అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలున్నా యని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నామని సీఎం అన్నారు. రాజధాని లేకపోవడంవల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలున్నాయని సీఎం వివరించారు. ఈ కారణం గానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## ఆర్థిక సంఘానికి సాదర స్వాగతం

రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టువంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వీడియో రూపంలో ప్రదర్శించి వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం,ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరించారు.

## గత ప్రభుత్వంలో ఐదేళ్లూ తీవ్ర నష్టం

2019 తరువాత నాటి ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా రాష్ట్ర ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టాన్ని సీఎం వివరించారు. గత 10 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు ప్రజెంటేషన్ ద్వారా సీఎం వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం అందించాలని కోరిన సీఎం... రాష్ట్రంలో నెలకొన్ని ప్రత్యేక పరిస్థితులు దృష్ట్యా కేంద్రం కేటాయింపులు జరిపేలా సిఫారసులు చేయాలని సీఎం విన్నవించారు.

## పనగారియా సేవలు ఎంతో విలువైనవి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ‘16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా ఎంతో అనుభవమున్న వ్యక్తి. ఆయన దేశానికి చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి. పనగారియా నీతి ఆయోగ్‌లో పనిచేసిన సమయంలోనే పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగించారు. దేశంలో ఉన్న ఇతర జాతీయ ప్రాజెక్టుల పురోగతి మందగించడంతో పోలవరం ప్రాజెక్టు పూర్తికావాలంటే రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని సిఫారసు చేశారు. వచ్చే పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మీరు కూడా రావాలని కోరుతున్నాను” అని సీఎం అన్నారు.

## మోదీ నాయకత్వంలో దేశ ముఖచిత్రం మారుతోంది

“ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించేస్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం. 2028నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఏపీలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతున్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా” అని సీఎం అన్నారు.

## 4సార్లు సీఎంగా చేసినా ఇన్ని సవాళ్లు చూడలేదు

“నేను ప్రస్తుతం నాలుగవ సారి సీఎంగా ఉన్నాను. కానీ ఇన్ని సవాళ్లు, ఇన్ని ఆర్థిక కష్టాలు ఎప్పుడూ చూడలేదు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచకత్వానికి రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అప్పుల కోసం గత ప్రభుత్వం తహసీల్దార్ ఆఫీస్‌లు కూడా తాకట్టు పెట్టింది. 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టుపెట్టింది. ఇలాంటి సమస్యల నుంచి బయటకు వచ్చి రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు గట్టి సంకల్పంతో పనిచేస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి బ్యాలెన్స్ చేసుకుంటూ... సుపరిపాలన అందిస్తున్నాం. ఇలాంటి సమయంలో... ఈరోజు మేం నిలబడేందుకు, ముందుకు వెళ్లేందుకు మీరు సాయం చేస్తే... రేపు పుంజుకుని మాకున్న బలం ద్వారా అనూహ్య విజయాలు సాధిస్తాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో మావంతు పాత్ర పోషిస్తాం. తద్వారా దేశ నిర్మాణంలో ముఖ్యమైన రాష్ట్రంగా నిలుస్తాం. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు, ఉద్యోగ కల్పనకు అవసరమైన పెట్టుబడులు సాధించేందుకు మేం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.జాబ్ ఫస్ట్ అనే నినాదంతో...స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానంతో మేం పనిచేస్తున్నాం” అని ముఖ్యమంత్రి వివరించారు.

## వాట్సప్ గవర్నెన్స్‌కు హ్యాట్సాఫ్

అనంతరం వివిధ అంశాలపై ఆర్థిక సంఘం తమ అభిప్రాయాలు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌పై చైర్మన్‌తో పాటు కమిషన్ సభ్యులు ప్రశంసలు తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళ్లారా అని సీఎంను పనగరియా అడిగారు. ఇంకాలేదని, వచ్చే నెలలో ప్రధానితో భేటీ సందర్భంగా ఆయనకు ఈ ప్రాజెక్ట్‌పై వివరిస్తామని సీఎం తెలిపారు. ప్రభుత్వ సేవలకు కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ వాట్సాప్ ద్వారా సేవలు పొందే పరిస్థితి తీసుకువస్తున్నామని, రానున్న రోజుల్లో 1000 సేవలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం తమను ఎంతో ఆశ్చర్య పరిచిందని, వృద్ధి గణాంకాలపై ఇంత లోతుగా విశ్లేషించడం, కేంద్ర సాయం పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను పనగారియా ప్రశంసించారు. మరోవైపు 30 ఏళ్ల క్రితం తాను హైదరాబాద్ వెళ్లిన నాటికి...

- (మిగతా వివరాలు 3లో)







# పునర్నిర్మాణానికి అండనివ్వండి

(2వ పేజీ తరువాయి)

నేటికీ ఎంతో అభివృద్ధి చెందిందని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమైందని ఆర్థిక సంఘం సభ్యురాలు అన్నెజార్జ్ మాథ్యూ అన్నారు. అమరావతి కూడా అదేస్థాయిలో చంద్రబాబు అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

## రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై సీఎం ప్రజంటేషన్ ఏపీ వృద్ధికి అనుకూలతలు

'అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ-చెన్నయ్, చెన్నయ్-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచే అవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ - ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్, ఐవోటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్‌వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారతదేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది.

## స్వర్ణాంధ్ర-2047 విజన్

భారతదేశాన్ని 2047కల్లా వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు విజన్ రూపొందించుకున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి కనీస అవసరాలు తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కుళాయి కనెక్షన్, వంటగ్యాస్, సమృద్ధిగా విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, చెత్తనుంచి సంపద సృష్టి కేంద్రాలు, విద్యుత్ ఆదా చేసే వీధి లైట్లు, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలు బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం.

## వినూత్న కార్యక్రమం పీ4

జీరో పావర్టీ లక్ష్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను... అత్యున్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది సంపన్నులు ఆదుకేనే పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో అసమానతలు తొలిగేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. జనాభా వృద్ధిపైనా దృష్టి సారించాం.

## స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాలు

ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ అవతరించేలా కృషి చేస్తున్నాం. అలాగే తలసరి ఆదాయం 42,000 వేల డాలర్లకు చేరడంతో పాటు ఎగుమతులు 450 బిలియన్ డాలర్లు, సగటు జీవిత కాలం 85 ఏళ్లు, అక్షరాస్యత 100 శాతం సాధించడం, నిరుద్యోగ రేటు 2 శాతానికి మించకుండా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం.




## రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం

ప్రస్తుతం జీఎస్డీపీ రూ.18.25 లక్షల కోట్లు ఉండగా, 2028-29 నాటికి రూ.29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 2029కల్లా రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది.

## 2014-15 నాటికి వివిధ రంగాల వాటా

2014లో రాష్ట్ర విభజనతో ఆదాయ వనరులు అన్నీ తెలంగాణకు వెళ్లాయి. కేవలం ప్రాథమిక రంగంపైన మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఆధారపడాల్సి వచ్చింది. 2014లో ఏపీకి 31శాతం ఆదాయం ప్రధానంగా వ్యవసాయ రంగం నుంచి వస్తే, తెలంగాణ రాష్ట్రానికి 16 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. అలాగే పరిశ్రమల రంగం నుంచి ఏపీకి 25 శాతం, తెలంగాణకు 22 శాతం, సేవల రంగం నుంచి ఏపీకి 44 శాతం, తెలంగాణ 61 శాతం వాటా ఉంది.

## 2023-24 నాటికి వివిధ రంగాల వాటా

2023-24 నాటికి ఏపీ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా 34 శాతం ఉంటే, భారతదేశానికి 20 శాతం, తెలంగాణకు 15 శాతం ఉంది. ఏపీలో పరిశ్రమల రంగం వాటా 24 శాతం ఉంటే, భారతదేశంలో 26 శాతం, తెలంగాణలో 18 శాతం ఉంది. ఏపీలో సేవలరంగం వాటా 42 శాతం ఉంటే, భారతదేశంలో 54 శాతం, తెలంగాణలో 67 శాతం ఉంది.

## ప్రధాన ఆదాయ వనరు లేదు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైదరాబాద్ ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ ఆదాయం ఏపీ కోల్పోయింది. దీంతో తెలంగాణకు ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. ఇది తెలంగాణ వృద్ధికి, తలసరి ఆదాయం పెరుగుదలకు, ఏపీ వెనకబాటు తనానికి కారణమైంది.

## గత ప్రభుత్వ హయాంలో కోలుకోలేని నష్టం

గత ప్రభుత్వ హయాంలో 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రానికి ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. 2014 - 2019 మధ్య 13.49 శాతం సరాసరి వృద్ధి వుంటే... 2019-2024 మధ్య సరాసరి వృద్ధి 10.32 శాతానికి పడిపోయింది.

## జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయం తక్కువ

దేశంలోని ముఖ్యమైన రాష్ట్రాలతో పోల్చుకుంటే జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయ వనరుల శాతం ఏపీలో తక్కువుగా ఉంది. ఏపీలో 6.48 శాతం ఉంటే, తెలంగాణలో 9.51 శాతం, కేరళలో 8.49 శాతం, మహారాష్ట్రలో 7.93 శాతంగా ఉంది.

## విభజనతో నష్టం-పంపకాలు పెండింగ్

విభజనతో జాతీయ సంస్థలు, విద్య-వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

## తలసరి ఆదాయంలోనూ తలకిందులు

రాష్ట్రం విడిపోయే నాటికి 2014-15లో ఏపీ తలసరి ఆదాయం రూ.93,903 ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉండేది. మొదటి ఐదేళ్ల మా పాలనలో ఏపీలో తలసరి ఆదాయం 13.21 శాతం పెరిగి 2019కి రూ.1,54,031కు చేరుకుంది. అదే కాలానికి తెలంగాణలో 13.37 శాతం పెరిగి రూ.2,09,848 అయ్యింది. 2019-24 మధ్య ఏపీలో తలసరి ఆదాయ వృద్ధి 9.18 శాతానికి పడిపోయింది. తెలంగాణలో మాత్రం 11.45 శాతం నమోదైంది. దీంతో 2023-24లో ఏపీ తలసరి ఆదాయం రూ.2,37,951, తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,56,56 నమోదైంది. ఇలా రాష్ట్ర విభజన, గత ప్రభుత్వ విధ్వంసం కారణంగా తలసరి ఆదాయంలో

- (మిగతా వివరాలు 4లో)







# పునర్నిర్మాణానికి అండనివ్వండి

(3వ పేజీ తరువాయి)
తెలంగాణకు, ఏపీకి వ్యత్యాసం భారీగా పెరిగిపోయింది. దక్షిణ భారత రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయమే అత్యంత తక్కువ.

### ఖచ్చితంగా చేయాల్సిన వ్యయమే ఎక్కువ

రాష్ట్రానికి సొంతంగా వచ్చే ఆదాయం కన్నా... వడ్డీ చెల్లింపులు, పెన్షన్లు, జీతాలు.. ఇలా ఖచ్చితంగా ఖర్చు చేయాల్సిన వ్యయం ఎక్కువగా ఉంటోంది. 2023-24లో చూస్తే... మొత్తం ఖచ్చితంగా చేయాల్సిన వ్యయం రూ.1,0322 కోట్లు ఉంటే, సొంత ఆదాయం రూ.93,410 కోట్లు మాత్రమే ఉంది. అంటే ఆదాయం కన్నా, ఖచ్చితంగా చేయాల్సిన వ్యయం 110.6 శాతం ఎక్కువ ఉంది. ఇది రాష్ట్రానికి భారంగా మారింది.

### 2019-24లో గాడితప్పిన వ్యవస్థ

గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం, ఆదాయ వృద్ధిపై దృష్టి పెట్టకపోవడం రాష్ట్రానికి భారీగా నష్టం కలిగించింది. రెవెన్యూ వ్యయంపై ఎలాంటి నియంత్రణ లేదు. 2024లో అధికారం చేపట్టేనాటికి మొత్తం రుణాలు రూ.9.74 లక్షల కోట్లకు ఉంది. దీనికి తోడు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన బకాయిలు రూ.1.35 లక్షల కోట్లు ఉన్నాయి. మూలధన వ్యయం కూడా 2014-19లో 2.01 శాతం నుంచి 2019-24కి 1.38 శాతానికి తగ్గింది.

### ఈ 9 నెలల్లో గాడిలో పెట్టాం

2024లో అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం మిగిల్చిన రూ.24,811 కోట్ల బకాయిలు చెల్లించాల్సి వచ్చింది. కేంద్ర ప్రాయోజిక పథకాలకు సంబంధించిన బకాయిలు రూ.13,085 కోట్లు తీర్చాం.





మూలధన వ్యయానికి సంబంధించి రూ.13,314 కోట్లు చెల్లించాం. స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు రూ.3,339 కోట్లు ఖర్చు చేశాం. అమరావతి, పోలవరం, ఇండస్ట్రియల్ హబ్, పోర్టుల నిర్మాణం కోసం నిధులు భారీగా ఖర్చు పెడుతున్నాం.

### 19 కొత్త పాలసీలు తీసుకువచ్చాం

రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు ప్రవేశపెట్టాం. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ఎంఈ, మేరిటైమ్, క్లీన్ ఎనర్జీ, టూరిజం, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీల ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాం.

### స్వర్ణాంధ్ర సాకారానికి వృద్ధి రేటే ఆధారం

స్వర్ణాంధ్ర విజన్ -2047 సాకారం కావాలంటే వృద్ధి రేటు 15 శాతం ఉంటేనే సాధ్యమవుతుంది. 15 శాతం తగ్గకుండా వృద్ధి నమోదు చేయగలిగితే జీఎస్డీపీ రూ.347 లక్షల కోట్లకు చేరుతుంది. తలసరి ఆదాయం రూ.58,14,916కు పెరుగుతుంది. అదే 12.50 శాతం వృద్ధి నమోదైతే జీఎస్డీపీ రూ.214 లక్షల కోట్లు, తలసరి ఆదాయం రూ.35,85,473 అవుతుంది.

### ఏటా పెరుగుతున్న రెవెన్యూ లోటు

ప్రతీ ఏటా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ లోటు పెరిగిపోతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1,28,146 కోట్లు ఉంటే, 2030-31 నాటికి రూ.1,43,640 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నాం.

### వర్టికల్ డెవల్యూషన్ వాటా పెంచాలి

వికసిత్ భారత్ సాధనలో రాష్ట్రాలు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుంది. దీనికి ఆర్థిక సంఘం వర్టికల్ డెవల్యూషన్ వాటా ప్రస్తుతం ఉన్న 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలి.

అటు, హారిజెంటల్ డెవల్యూషన్‌లోనూ దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గిపోతోంది. 10వ ఆర్థిక సంఘం సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు హారిజెంటల్ డెవల్యూషన్ 24.30 శాతం ఉంటే, 15వ ఆర్థిక సంఘానికి వచ్చే సరికి 15.80 శాతానికి తగ్గింది. హారిజెంటల్ డెవల్యూషన్‌లో ఏపీ వాటా పరిశీలిస్తే... దేశ జీడీపీ, జాతీయ జనాభా వాటా కన్నా తక్కువగా ఉంది. ఇది ఆర్థికంగా ఏపీకి నష్టం కలిగిస్తోంది.

### గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు

రాష్ట్రాల్లో గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు కేటాయించేటప్పుడు 70 శాతం వెయిటేజీ జనాభాకు, 20 శాతం వెయిటేజీ వ్యవసాయం, అనుబంధ రంగాలకు 10 శాతం వెయిటేజీ ప్రాంతానికి ఇవ్వాలని ప్రతిపాదన.

గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు రూ.69,897 కోట్ల నిధులు అవసరం కాగా, రూ.7,381 కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో రూ.62,516 కోట్ల నిధులు కావాల్సి ఉంది.

### పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు

పట్టణ, స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థల కోసం రూ.19,871 కోట్ల గ్రాంట్లు అవసరం అవుతుంది. అలాగే 2026-2031 మధ్య కాలానికి ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు రూ.16,181 కోట్లు కావాల్సి ఉంది.

### ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ

క్లీన్ ఎనర్జీకి రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాం. 2030 నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం. దీనికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం ఉంది. 7.5 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుంది.

### అమరావతికి రూ.47,000 కోట్లు అవసరం

రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.77,249 కోట్లు అవసరం కాగా... వరల్డ్ బ్యాంక్, హడ్కో, కేఎఫ్‌డబ్ల్యు డెవలప్మెంట్ బ్యాంక్ ద్వారా ఫండింగ్ రూ.31,000 కోట్లు సమకూరాయి. ఇంకా కావాల్సిన నిధులు రూ.47,000 కోట్లు

### ఇవీ ఆంధ్రప్రదేశ్ అవసరాలు

1. పోలవరం-బనకచర్ల అనుసంధానం
2. తాగునీటి ప్రాజెక్టులు
3. 5 పర్యాటక హబ్‌లు(అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం) ఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంటర్, బుద్దిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు
4. నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత
5. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు
6. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు... ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫారసులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు.



# చంద్రబాబు దార్శనికుడు!

- క్రియాశీల, ఆచరణాత్మక నాయకుడు కూడా
- రాష్ట్రానికి ఏంకావాలో స్పష్టంగా అడిగారు..
- అద్భుతమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- నిధుల సిఫార్సులపై ఉదారంగానే వ్యవహరిస్తాం
- పన్ను వాటాల్లో రాష్ట్రాలకు 41శాతం
- ఇదీ.. 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు
- త్వరలోనే 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు
- మీడియా సమావేశంలో అరవింద్ పనగారియా




అమరావతి (చైతన్య రథం): ఐదేళ్లకోసారి ఏర్పాటయ్యే ఆర్థిక సంఘం భారత రాజ్యాంగం నిర్దేశించిన విధులను నిర్వర్తిస్తోందని, కేంద్ర ప్రభుత్వ పన్నుల రాబడిలో రాష్ట్రాలకు ఏవిధంగా పంపిణీ చేయాలనే అంశంపై సిఫార్సులు చేస్తుందని 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ డాక్టర్ అరవింద్ పనగారియా అన్నారు. 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా బుధవారం నోవాటెల్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగానే కేంద్రంనుంచి 28 రాష్ట్రాలకు పన్నుల నికర రాబడి పంపిణీ ఉంటుందన్నారు. గ్రామీణ, పట్టణ, స్థానిక సంస్థలకు గ్రాంట్లకు సంబంధించి కూడా ఆర్థిక సంఘం సిఫార్సులు చేయాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా విపత్తు ఉపశమనంతోపాటు రాష్ట్ర, రంగాలవారీగా నిర్దిష్ట గ్రాంట్లనూ పరిశీలిస్తుందన్నారు.

రాష్ట్ర జీఎస్‌టీ, మద్యంపై ఎక్సైజ్, పెట్రోలుపై రాష్ట పన్నులువంటివి నేరుగా రాష్ట్రాలకు వెళ్తాయని, కొన్ని పన్నులు నేరుగా కేంద్ర ప్రభుత్వానికి వెళ్తాయని పనగారియా వివరించారు. అదేవిధంగా కొన్ని సుంకాలు, సర్‌ఛార్జీలు కూడా కేంద్రానికి నేరుగా వెళ్తాయన్నారు. అయితే ప్రధాన పన్ను వనరుల నికరరాబడితో కూడిన విభజించదగిన పూల్‌లో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల మధ్య ఎలా విభజించాలనే దాంతోపాటు వివిధ పరిమితుల ఆధారంగా 28 రాష్ట్రాల మధ్య పన్నులవాటాను ఎలా పంపిణీ చేయాలో ఆర్థిక కమిషన్ సిఫార్సు చేస్తుందని వివరించారు. 15వ ఆర్థిక సంఘం రాష్ట్రాలకు 41శాతం వాటాను సిఫార్సు చేసిందని, అన్ని స్థానిక గ్రాంట్లు లేదా విపత్తు ఉపశమనం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ నుంచి రావాల్సి ఉంటుందని, అంటే వాటా కేవలం 41శాతానికి పరిమితం కాదని పేర్కొన్నారు. 11వ ఆర్థిక సంఘం (2001-05) కేంద్ర పన్నుల్లో 29.5 శాతం వాటాను సిఫార్సు చేసిందని, 12వ ఆర్థిక సంఘం 30.5 శాతం సిఫార్స్ చేస్తే.. 14వ ఆర్థిక సంఘం సమయంలో ఇది గణనీయంగా 42 శాతానికి పెరిగిందన్నారు. ఆ తర్వాత 15వ ఆర్థిక సంఘంలో 41 శాతంగా ఉందన్నారు.

## రాష్ట్రాలతో విస్తృత సంప్రదింపులు జరుపుతున్నాం

నిధుల వాటా పంపిణీకి సంబంధించి సిఫార్సులు చేసేందుకు వీలుగా రాష్ట్రాలతో విస్తృత సంప్రదింపులతోపాటు వివిధ వర్గాల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందని.. ఈక్రమంలో ఇప్పటికే 22 రాష్ట్రాల్లో పర్యటించడం జరిగిందని, 23వ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఐదు రాష్ట్రాలు మిగిలిఉన్నట్లు తెలిపారు.

రాష్ట్రానికి ఏంకావాలో కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అద్భుతమన్నారు. దార్శనికత గల ముఖ్యమంత్రిగా అభివర్ణిస్తూ.. అమరావతి నిర్మాణం ప్రారంభం నుండి ప్రణాళికాబద్ధమైన రాజధాని నగరం, దాని చరిత్ర గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్, ఏవీ ప్రజంటేషన్‌లో వివరించారన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్‌కు నాయకత్వం వహిస్తున్నప్పుడు, భీమ్ అప్లికేషన్, యూపీఐ వ్యవస్థ అభివృద్ధికి దారితీసిన డిజిటలైజేషన్‌పై కమిటీకి అధ్యక్షత వహించినప్పుడు, 2015 నుండి నీతి ఆయోగ్‌లో ఉన్న సమయంలో ముఖ్యమంత్రితో తనకున్న అనుబంధాన్ని పనగారియా గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి క్రియాశీల, ఆచరణాత్మక నాయకత్వాన్ని ప్రశంసించారు. వచ్చే 20-25 సంవత్సరాలలో భారతదేశం ఎలా ఉండబోతోందో, 2047 వికసిత్ భారత్ దార్శనికత గురించి మరియు స్వర్ణాంధ్ర -2047 దార్శనికతను వివరించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై విభజన ప్రభావం, వనరుల లభ్యత, భవిష్యత్తు అవసరాలను ముఖ్యమంత్రి తన ప్రజెంటేషన్‌లో కవర్ చేశారని పేర్కొన్నారు. ఆర్థిక సంఘం వర్టికల్ డెవల్యూషన్ వాటా ప్రస్తుతం ఉన్న 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని ముఖ్యమంత్రి కోరినట్లు తెలిపారు. రాష్ట్రాల మధ్య వాటా పంపిణీకి సంబంధించి జనాభాకు ఇచ్చే వెయిటేజీని 15 శాతం నుంచి 5 శాతానికి, విస్తీర్ణానికి ఇచ్చే వెయిటేజీని 15 శాతం నుంచి అయిదు శాతానికి తగ్గించాలని రాష్ట్రం కోరిందన్నారు.

ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో సంతాన సాఫల్య రేటు (టీఎఫ్ఆర్) పడిపోయిన నేపథ్యంలో ఒక నిర్దుష్ట స్థాయికిమించి జనాభా పెరుగుదలకు ప్రోత్సాహం అవసరమని గుర్తించే మరింత సమగ్ర విధానాన్ని తీసుకురావాలన్న ముఖ్యమంత్రి విజ్ఞప్తి గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఎదురయ్యే సవాళ్లను కమిషన్ పరిశీలిస్తుందన్నారు. ఇప్పటివరకు ఆర్థిక సంఘం ఎలాంటి నిర్ణయాలూ తీసుకోలేదని.. విస్తృత సంప్రదింపుల ప్రక్రియను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇంకా చాలా చర్చలు జరగాల్సి ఉందని తెలిపారు.

16వ ఆర్థిక సంఘానికి సంబంధించి పనగారియా వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘానికి ఎటువంటి షరతులు విధించకపోవడం ఇదే మొదటిసారి అన్నారు. పన్నుల వాటాపై సిఫార్సులు చేయడంలో ఆర్థిక సంఘానికి పూర్తిస్థాయిలో స్వాతంత్ర్యం ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్ సిఫార్సులకు సంబంధించి రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లను అంగీకరిస్తూ ఛైర్మన్ సానుకూలతను వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా విస్తృత సంప్రదింపులు, భాగస్వామ్య పక్షాలతో చర్చలు పూర్తిచేసిన తర్వాతే ఆర్థిక సంఘం సిఫార్సుల నివేదికను సమర్పిస్తుందని తెలిపారు. సమావేశంలో ఆర్థిక సంఘం సభ్యులు మనోజ్ పాండా, అన్నే జార్జ్ మాథ్యూ, రాష్ట్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి కేంద్రం వాటా పెంచండి

- రాజధానిలేని రాష్ట్రంగా గుర్తించాలి
- రెవిన్యూ లోటునూ పరిగణించాలి
- విద్య, వైద్యానికి సెక్టార్లవారీ గ్రాంట్స్
- 16వ ఫైనాన్స్ కమిషన్‌కు తెదేపా వినతి
- ఇతోధికంగా నిధులివ్వండి: జనసేన
- పార్టీల అభిప్రాయాలు తీసుకున్న ఫైనాన్స్ కమిషన్



అమరావతి (చైతన్య రథం): ఏపీ ఎదుర్కొంటున్న ఆర్థిక క్లిష్టపరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రానికి కేంద్రం వాటాను పెంచాలని 16వ ఆర్థిక సంఘాన్ని తెలుగుదేశం పార్టీ కోరింది. రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా, సభ్యులు మనోజ్ పాండా, అన్నే జార్జ్ మాథ్యూలు బుధవారం నోవాటెల్ హెూటల్‌లో వివిధ రాజకీయ పక్షాలను కలిసి ముఖాముఖి నిర్వహించారు. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు.. ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వి చిరంజీవి రావు, మాజీ ఎమ్మెల్సీ పి అశోక్‌బాబులు మాట్లాడారు. 15వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో రాష్ట్ర రెవెన్యూ లోటును పరిగణలోకి తీసుకుందని గుర్తుచేస్తూ.. 16వ ఆర్థిక సంఘం సైతం రెవెన్యూ లోటును పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అలాగే, రాష్ట్రంలోని ఆర్థిక క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని.. కేంద్రం కేటాయింపుల వాటాను పెంచాలన్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు సెక్టార్లవారీగా గ్రాంట్స్‌ను అందివ్వాలన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏపీ అనే విషయం గుర్తుంచుకుని, పాపులేషన్ లెక్కలను కూడా 1971 జనాభా లెక్కల ప్రకారంగా సిఫార్సులుంటే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. పాపులేషన్ గ్రోత్ రేట్ ఆధారంగా నిధులు పంపకాలు ఉండాలన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ వాటా పెంచాలని విజ్ఞప్తి చేస్తూ.. రాష్ట్రంలో వెనుకబడివున్న ప్రాంతాలకు నిధులు పెంచాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు నిధులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

జనసేన పార్టీ ప్రతినిధులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, బొలిశెట్టి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. వెనుకబడిన రాష్ట్రాలకు ఇచ్చేవిధంగా ఏపీకి ఆర్థిక సాయం అందించాలని కోరారు. స్థానిక సంస్థల బలోపేతానికి చేయూత ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో రోడ్లు చాలావరకు ఇబ్బందికరంగా ఉన్నాయని, వాటి అభివృద్ధికి నిధుల సాయం చేయాలన్నారు. రాష్ట్రంలోని 972 కిమీ కోస్టల్ లైన్ అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రానికి 90శాతం గ్రాంటుగా నిధులు అందించాలన్నారు. తాగు నీరు, రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని నగర, గ్రామ పంచాయతీలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. వాటర్ వర్క్స నిధులు, జలజీవన్ మిషన్ ఫండ్స్ రాష్ట్రానికి ఇవ్వాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వర్క్సకు నిధులు పెంచాలన్నారు.

బీజేపీ ప్రతినిధులుగా 20 సూత్రాల కార్యక్రమం అమలు ఛైర్మన్ లంకా దినకర్, ఎంఎల్ఏ ఆదినారాయణ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు పెంచాలన్నారు. 14వ ఫైనాన్స్ కమిషన్ ఇచ్చిన నిధులు కన్నా 15వ ఫైనాన్స్ కమిషన్ ఇచ్చిన నిధులు తక్కువగా ఉన్నాయని, అవి ఎందుకు తగ్గుతున్నాయో పరిశీలించి సరిచేయాలన్నారు. రాష్ట్రానికి ఉన్న తీరప్రాంతం ద్వారా ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి సాధించవచ్చని, రాష్ట్రంలో రంగాలవారీగా నిధులు పెంచాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతాల్లో నిధులు పెంచాలని, నాచురల్ ఫార్మింగ్‌కు రాష్ట్రంలో ప్రాముఖ్యత పెరుగుతుందని ప్రాధాన్యత కల్పించాలన్నారు. రోడ్లకు ఫండింగ్ ఇవ్వాలని, రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఇళ్ల నిర్మాణం ఉన్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

సీపీఎం నేతలు వెంకటేశ్వరరావు, బాబురావులు మాట్లాడుతూ ఏపీకి స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని కోరారు. పోలవరం ప్రాజెక్టను కేంద్రం నిధులతోనే నిర్మాణం పూర్తి చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేసి అభివృద్ధికి చేయూత నందించాలన్నారు. బుందేలుఖండ్ తరహాలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక నిధులను కేటాయించాలన్నారు. రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చిన రుణాలు పెరిగిపోతున్నాయని, వాటిని మాఫీ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులుగా మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వము విడుదల చేయాలని కోరారు. స్థానిక సంస్థలకు గ్రాంట్లు విడుదల చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసము, పరిహారానికి నిధులిచ్చి.. నిర్మాణంలో జాప్యాన్ని నివారించాలన్నారు. ఆమ్ ఆద్మీ ప్రతినిధులు నేతి ఉమామహేశ్వరరావు, బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి 16వ ఆర్థిక సంఘం తోడ్పాటు అందించాలని కోరారు. రెవెన్యూలోటును తగ్గించడంలో కేంద్ర నిధులు అవసరం రాష్ట్రానికి ఎంతైనా ఉందన్నారు.







16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాకు మెమోరాండం అందజేసిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.






రాష్ట్రంలో 16వ ఆర్థిక సంఘం పర్యటన సందర్భంగా విజయవాడ బెర్మ్ పార్కులో ఆర్థిక శాఖ ఇచ్చిన విందులో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తున్న సీఎం చంద్రబాబు







# ఐటీరంగం గేమ్‌ఛేంజర్ టీసీఎస్

## మంత్రి నారా లోకేష్ కృషితో ఐటీ హబ్‌గా విశాఖ - 20లక్షల ఉద్యోగాల కల్పనలో ఒక మైలురాయి


అమరావతి (చైతన్య రథం): ప్రఖ్యాత ఐటి దిగ్గజం టీసీఎస్‌కు విశాఖలో 21.16 ఎకరాలను 99 పైసలకు కేటాయిస్తూ రాష్ట్రప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ఎన్నికల హామీని నెరవేర్చేందుకు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. మంత్రి లోకేష్ గతఏడాది అక్టోబర్‌లో ముంబయ్‌లోని టీసీఎస్‌ను సందర్శించి తమ రాష్ట్రంలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌కు విజ్ఞప్తిచేశారు. తర్వాత టీసీఎస్ ప్రతినిధులతో నిరంతర చర్చలు సాగించి చివరకు విజయం సాధించారు. విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం ఆ సంస్థ రూ.1370 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనిద్వారా యువతకు 12వేల ఐటీ ఉద్యోగాలు లభించనున్నాయి. ఐటీ ఇన్వెస్టిమెంట్స్ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించదనడానికి ఇదొక ఉదాహరణ.

విశాఖ నగరాన్ని ఐటి హబ్‌గా మార్చడానికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిలో టిసిఎస్ గేమ్‌ఛేంజర్ కాబోతోంది. ఆంధ్రప్రదేశ్ ఐటీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. విశాఖలో డాటా సెంటర్ల ఏర్పాటుకు ప్రముఖ సంస్థలు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ప్రభుత్వ నిర్వాకంతో ఐటి హిల్స్‌నుంచి పారిపోయిన కంపెనీలన్నీ ఒక్కొక్కటిగా రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయి. రాష్ట్ర ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చుతున్నాయి. ఫలితంగా గత 10నెలల్లో 8 లక్షల కోట్ల పెట్టుబడులు, 5 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు వివిధ పారిశ్రామిక సంస్థలు ముందుకొచ్చాయి. బడా సంస్థలను ఆకర్షించేందుకు వివిధరకాల ప్రోత్సాహకాలు ఇవ్వడం ప్రభుత్వాల వ్యూహంలో భాగం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలో గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో టాటా మోటార్స్‌ను గుజరాత్‌లోని సనంద్‌కు తీసుకెళ్లేందుకు 99 పైసలకు భూమిని కేటాయించారు. ఇది గుజరాత్‌లోని ఆటో పరిశ్రమకు ఒక మైలురాయిగా



నిలచింది. అదేతరహాలో ఏపీలో టీసీఎస్‌కు భూములు కేటాయించి ఐటి పరిశ్రమకు జవసత్వాలు నింపేందుకు కృషి జరుగుతోంది.

గత అయిదేళ్లుగా రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన ఐటిరంగానికి జవసత్వాలు నింపే దిశగా మంత్రి లోకేష్ చర్యలు చేపట్టారు. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన ఐటి, ఎలక్ట్రానిక్స్ పాలసీలను ప్రకటించారు. దేశంలో మరే రాష్ట్రంలోని లేనివిధంగా అత్యుత్తమ ప్రోత్సాహకాలతో 2024-29 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ తయారీ విధానం, ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్ అండ్ డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీలను ప్రకటించారు. అక్టోబర్ 25నుంచి వారంరోజుల పాటు అమెరికాలో పర్యటించారు. సిలికాన్ వ్యాలీ, సీటెల్, న్యూయార్క్‌తో సహా ప్రధాన నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడి అవకాశాలపై ప్రపంచస్థాయి టెక్నాలజీ సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చలు జరిపారు. టెస్లా, గూగుల్, యాపిల్, అడోబ్, మైక్రోసాఫ్ట్, ఫాల్కాన్ ఎక్స్, సేల్స్ ఫోర్స్, జడ్ స్కాలర్‌వంటి 100 ప్రముఖ కంపెనీల ప్రతినిధులను కలిసి రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు గల అనుకూలతలను వివరించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదేళ్లలో ఐదు లక్షలు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.



## సంఘ సంస్కర్తకు నివాళి: సీఎం

అమరావతి (చైతన్య రథం): సాంఘిక దురాచారాలపై పోరాటాలు చేసిన సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'సంఘ సంస్కర్త, తొలి తెలుగు నాటకకర్త వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. వితంతు వివాహాలు జరిపించడంతో పాటు సాంఘిక దురాచారాలపై ఆనాడే పోరాటాలు చేసిన వీరేశలింగం పంతులు సంఘసేవ, సాహితీ సేవలను సదా స్మరించుకుందాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## వీరేశలింగం ఆశయసాధనకు పునరంకితమవుదాం: లోకేష్

అమరావతి (చైతన్య రథం): కందుకూరి వీరేశలింగం జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్యా మంత్రి నారా లోకేష్ ఘననివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'గొప్ప సంఘ సంస్కర్త, తెలుగుజాతి గర్వించదగిన మహోన్నత వ్యక్తి, సామాజిక దురాచారాల నిర్మూలనకు విశేష కృషిచేసిన కందుకూరి వీరేశలింగం సదా స్మరణీయుడన్నారు. తాను నమ్మిన సత్యాన్ని, సిద్ధాంతాన్ని తూచా తప్పకుండా పాటించారన్నారు. తొలి వితంతు వివాహం, తొలి సహవిద్యా పాఠశాలను ప్రారంభించి మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే కాదు, తెలుగు సాహితీరంగంలోనూ తనదైన ముద్రవేశారని స్మరించుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయ సాధనకు ప్రతిఒక్కరం పునరంకితం అవుదామని' నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# 2న ప్రధాని మోదీ రాక

- అమరావతి పర్యటన ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష
- పీ-4 ప్రారంభించిన ప్రాంతంలోనే వేదిక
- అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభం
- ఏర్పాట్లను సమీక్షించనున్న మంత్రుల బృందం
- ప్రధాని పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



అమరావతి (చైతన్య రథం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 2న అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభించేందుకు రానున్నారని అందుకు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. ఈమేరకు ప్రధాని పర్యటన ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణకు రాష్ట్రమంత్రులు పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్, పి.నారాయణలతో కూడిన మంత్రివర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం ఇప్పటికే నియమించిందన్నారు. ఈ కమిటీ సోమవారం ఉ.11.గంలకు అమరావతి సచివాలయంలో అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించనుందని తెలిపారు. రాష్ట్ర సచివాలయం వెనుకవైపున ఇటీవల పి-4 కార్యక్రమం ప్రారంభించిన ప్రాంతంలోనే ప్రధాని కార్యక్రమ సభా వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధాని పర్యటన మే 2కి నిర్ధారణ అయిందని, అయితే ఆ కార్యక్రమం ఉదయం నిర్వహించాలా? లేక సాయంత్రం నిర్వహించాలా? అనేది ఖరారుకావాల్సి ఉందన్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఉందని అందుకు సంబంధించి ఆయా శాఖల అధికారులకు గురువారం తగిన ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కాలంలో విశాఖలో జరిగిన ప్రధాని పర్యటన కార్యక్రమంలో విధులు నిర్వహించిన అధికారులకు ఈసారి కూడా తగిన విధులు కేటాయించడం జరుగుతుందని, ఆ అధికారుల జాబితాను సిద్ధం చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు.

ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రధాని పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులెవరికీ ఎలాంటి అసౌకర్యం కలగని రీతిలో కనీస సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని విజయానంద్ స్పష్టం చేశారు. ముఖ్యంగా వివిధ గ్రామాల మీదగా ప్రముఖులు, సాధారణ ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకోవాల్సి ఉందని.. ఆయా రోడ్లన్నీ గ్రామీణ రహదారులై ఉన్నందున ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. మొత్తం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేందుకు వైద్య ఆరోగ్య కుంటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండ్యన్‌ను నోడలు అధికారిగా నియమించడం జరిగిందని, అధికారులు అందరూ ఆయనతో సమన్వయం చేసుకుని తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని విజయానంద్ ఆదేశించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ప్రధాని పర్యటనలో పాల్గొనే విఐపిలు, ఇతర ప్రముఖుల వివరాలను పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఆయా శాఖల అధికారులు చేయాల్సిన ఏర్పాట్లు ఇతర అంశాలకు సంబంధించి తగిన మార్గదర్శకాలను జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ నోడలు అధికారిగా నియమించబడిన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ సచివాలయం వెనుక వైపున పి-4 కార్యక్రమం జరిగిన ప్రాంతంలో ప్రధాని సభావేదిక ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్కడి నుండే ప్రధాని మోడి పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయనున్నారని వివరించారు. ప్రధాని సభలో సుమారు 5లక్షల మంది ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేయనున్నామని, ప్రధాన వేదికవద్ద 50వేలమంది కూర్చునే విధంగాను, మరో లక్షమంది రోడ్లు వెంబడి నిలబడి ప్రధానికి స్వాగతం పలికే విధంగా, మిగతావారు వివిధ ప్రాంతాల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. వీఐపిలు, ప్రజలు తదితరులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదార్లను గుర్తించడం జరగిందని, ఆయా రహదార్లలో ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఏలూరు, ప్రకాశం సమీప జిల్లాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు ప్రధాని సభలో పాల్గొనేలా మిగతా జిల్లాల నుండి తగిన విధంగా పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు వీరపాండ్యన్ తెలిపారు.

ఈ సమావేశంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ ఐజి హరినారాయణ, సీఆర్డీఏ అదనపు కమీషనర్లు నవీన్, సూర్య ప్రవీణ్, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వర్చువల్‌గా గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కలక్టర్లు, వివిధ శాఖాధిపతులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌లో గ్రామీణాంధ్రప్రదేశ్ కీలకం

- పంచాయతీల స్వయం ప్రతిపత్తి లక్ష్యంగా ముందుకు
- పర్యావరణ హితంగా గ్రామాల్లో ఆర్థిక వృద్ధికి కృషి
- గుంతల రహిత రోడ్లు, గ్రామీణ ఉత్పత్తులకు మార్కెటింగ్
- పాలనలో పారదర్శకత, జవాబుదారీతనంతో పారిపాలన
- పంచాయతీరాజ్‌కు ఆర్థిక సంఘం సహకారం అవసరం
- 16వ ఆర్థిక సంఘం సమావేశంలో పవన్‌కళ్యాణ్




అమరావతి(చైతన్యరథం): వికసిత్ భారత్ లక్ష్య సాధనలో గ్రామీణాంధ్రప్రదేశ్ కీల కం..పంచాయతీల స్వయం ప్రతిపత్తి సాధన లక్ష్యంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముందుకువెళుతుందని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మం త్రి పవన్‌కళ్యాణ్ తెలిపారు. గ్రామాల సమగ్రాభివృద్ధితో గ్రామాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడం, వలసలు అరికట్టడం, ఆహార భద్రత వంటి లక్ష్యాల సాధన సాధ్య పడు తుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతంలో ఆర్థిక సంఘం సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ దిశగా ఆర్థిక సంఘం సహాయ సహకారాలతో పనిచేస్తామ న్నారు. బుధవారం సచివాలయంలో 16వ ఆర్థిక సంఘం సభ్యులతో నిర్వహించిన సమా వేశంలో పాల్గొన్నారు. 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగరియా, ఇతర సభ్యుల తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ పక్షాన పవన్ తొమ్మిది అంశాలతో కూడిన ప్రతిపాదనలను ఆర్థిక సంఘం ముందుకు ఉంచారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్య సాధనలో గ్రామాలకు సమాన పాత్ర ఉండా లి. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు కలసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రతి గ్రామాన్ని డిజిటల్ పంచాయతీగా అభివృద్ధి చేసే లక్ష్యంతో వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయనున్నామ ని వివరించారు. దీంతోపాటు వ్యవసాయం, మార్కెట్, రోడ్లు, గ్రామీణ పంపిణీ హబ్‌ల ఏర్పాటు, గుంతలు లేని రహదారుల నిర్మాణం ధ్యేయంగా పెట్టుకున్నాం. పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఏకీకృత సేవల విధానం సిబ్బంది నియామకాలతో పాటు నైపుణ్య సామ ర్థ్యాల పెంపుదల, క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు వీలుగా సమూల మార్పులు తీసుకురావడం జరిగింది. ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచా యతీల్లో గ్రామసభలు నిర్వహించడం ద్వారా విప్లవాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే పనుల్లో ప్రజలను భాగస్వాములుగా చేయడంతో పాటు ఓ పారదర్శక విధానానికి నాంది పలికామని వివరించారు.

### గ్రామాల్లో జాతీయ భావం పెంపొందించేందుకు చర్యలు

పంచాయతీల్లో జాతీయ భావాన్ని పెంపొందించే క్రమంలో గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకునేందుకు వీలుగా నిర్వ హణ వ్యయాన్ని రూ.100 నుంచి రూ.10 వేలకు, రూ.250 నుంచి రూ.25 వేలకు పెంచడం ద్వారా జాతీయ వేడుకలు ఘనంగా నిర్వహించుకునే ఏర్పాటు చేశాం. పంచాయతీల్లో జాతీయ భావం పెంపొందేలా చర్యలు చేపట్టాం. గ్రామాల్లో కలప మొక్క ల పెంపకం, ఎకో టూరిజం అభివృద్ధి, సినిమా రంగం, మీడియా వ్యవస్థల నిర్వహణ అనువైన పరిస్థితులు తీసుకురావడం, ఇతర స్థానిక ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశా లు మెరుగుపర్చడం ద్వారా ఆర్థిక వృద్ధికి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్థానికంగా ఉన్న ప్రతికూలతలను అవకాశాలుగా మలుచుకునేలా మెరుగైన విధానాలను అమలు చేస్తున్నాం. ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో గో సంర క్షణ నిమిత్తం గోకులాల నిర్మాణం, హార్టీకల్చర్‌కు ప్రోత్సాహకాలు అందించడం, గిరిజ న..పీవీటీజీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు పెంపొందించే కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీలే దేశ నిర్మాణానికి పునాదులు అని నమ్ముతున్నాం. జాతీయ వృద్ధిలో పంచాయతీల పాత్ర కీలకం. ఇబ్బందులు ఉన్నప్ప టికీ 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.800 కోట్ల ఇంటి పన్నును వసూలు చేశాం. పంచాయతీరాజ్ సంస్థల విస్తరణ ద్వారా ఆర్థిక వృద్ధిని సాధన దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

### పాలనా వ్యవస్థలను ఏకతాటిపైకి తీసుకువస్తాం

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీటి సరఫరా సదుపాయం కల్పించి వాటిపై స్థానిక సంస్థల అజమాయిషీ కల్పించడం, ద్రవ, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేసి సంపద సృష్టించడం ద్వారా ఆదాయాన్ని అందించడం, చిట్టచివరి గ్రామాలను సైతం అనుసంధానిస్తూ ఆయా ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితు లను తట్టుకునే విధంగా రహదారుల నిర్మాణం చేపట్టడం వంటి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నాం. ప్రభుత్వ లక్ష్యాల సాధనకు రాష్ట్రంలో ఉన్న 13,371 గ్రామ పంచాయతీలు, 660 మండల పరిషత్‌లు, 26 జిల్లా పరిషత్‌లకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి కల్పించి బలోపేతం చేయాల్సి ఉంది. తమ అంచనా మేరకు 2026-2027 నుంచి 2030-2031 వరకు స్థానిక సంస్థలకు రూ.62,515 కోట్ల మేర నిధుల లోటు ఉంటుందని భావిస్తున్నాం. ఉమ్మడి గ్రాంట్లలో అత్యధిక శాతం స్థానిక అవసరాల అభివృ ద్ధికి వినియోగించాలి.

స్థానిక సంస్థలకు నిధులు నేరుగా పంపిణీ చేయడం ద్వారా అభివృద్ధి పనులు వేగంగా ముందుకు తీసుకువెళ్లే అవకాశం లభిస్తుంది. కూటమి ప్రభు త్వంలో పారదర్శకత, జవాబుదారీతనంతో పూర్తిస్థాయిలో సంస్కరణలు అమలు చేస్తూ.. పరిపాలనా వ్యవస్థలను ఏకతాటి మీదకు తీసుకురావడం ద్వారా వ్యవస్థల బలో పేతానికి కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.




## జర్నలిస్టుల క్రికెట్ పోటీల కప్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం) అమరావతి మీడియా ప్రతినిధులు నిర్వహించే క్రికెట్ టోర్నీ కప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు.

ఈనెల 18, 19, 20 తేదీల్లో అమరావతి జర్నలిస్టు క్రికెట్ లీగ్ పేరుతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులోని ఏసీఏ క్రికెట్ స్టేడియంలో ఈ పోటీలు జరుగనున్నాయి. మీడియాలో వివిధ విభాగాలకు చెందిన మొత్తం 10 జట్లు టోర్నీలో పాల్గొంటున్నాయి. మూడు రోజులు పాటు జరిగే పోటీలకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే నిర్వాహకులు పూర్తి చేశారు.

## చందనోత్సవ ఏర్పాట్లపై మంత్రుల బృందం సమీక్ష



విశాఖపట్నం (చైతన్య రథం): సింహాచలంలో చందనోత్సవం నిర్వహణ, ఆలయ అభివృద్ధి, పంచగ్రామాల సమస్య పరిష్కారంపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. దేవస్థానం కల్యాణమండపంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, వంగలపూడి అనిత, డీబీవీ స్వామి, అనగాని సత్యప్రసాద్ హాజరయ్యారు. ఆలయ అనువంశిక ధర్మకర్త, కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, పీవీజీఆర్ గణబాబు పాల్గొన్నారు. చందనోత్సవం నిర్వహణతో పాటు భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. తొలుత విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నను ఏపీ రాష్ట్ర మంత్రులు ఆనం నారాయణరెడ్డి, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, డోలా బాలవీరాంజనేయస్వామి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 30న జరగనున్న చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రుల వెంట భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఉన్నారు.

# నిర్విరామ శ్రామికుడు!



శ్రమని ఆయుధంగా మలుచుకుని, విజయాన్ని బానిసగా చేసుకుని ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు ధృవతారగా నిలిచారు. రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. రాజనీతిజ్ఞుడు వచ్చేతరం గురించి ఆలోచిస్తాడు. ఆ కోవకు చెందిన వ్యక్తి చంద్రబాబునాయుడు. దేశ రాజకీయరంగంలో అరుదైన విలక్షణ లక్షణాలు కలిగిన వ్యక్తిగా చంద్రబాబును మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి కొనియాడారు. అభ్యుదయ సమాజం కోసం ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రపంచ రూపురేఖల్ని మార్చగలిగిన కొద్దిమంది వ్యక్తుల్ని వరల్డ్ ఎకానమీ ఫోరం గుర్తించింది. వరల్డ్ డ్రీమ్ కేబినెట్ కు 14 మందిని ఎంపిక చేసింది. అందులో చంద్రబాబునాయుడుకు స్థానం లభించడం తెలుగువారికి దక్కిన అరుదైన గౌరవం. భారత రాజకీయ చరిత్రలో తనకంటూ ప్రత్యేక పేజీని లిఖించుకున్నారు. ఆయన జీవితంలో ప్రతి అడుగు నేటి యువతకు స్ఫూర్తిదాయకం. ఆయన 74 వసంతాలు పూర్తిచేసుకుని 75లోకి అడుగుపెడుతున్నారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లె అనే మారుమూల కుగ్రామంలో 1950 ఏప్రిల్ 20న ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, విద్యార్థి దశలోనే ప్రజా సంక్షేమాన్ని ఎంచుకొన్నారు.

చిన్ననాటి నుండి కృషి, పట్టుదల, అంకితభావం, కఠోరశ్రమ అలవరుచుకున్న నాయకుడు చంద్రబాబు. పల్లె నుంచి వచ్చినా ప్రపంచస్థాయి ఆలోచనా విధానం అలవరచుకున్నారు. పాలనలో ప్రజలే ముందు, ప్రజలే ముఖ్యం అని భావించారు. పాలనలో మానవీయత మరువద్దని చెప్పి ఆచరించారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం ఆరంభమైంది. స్వర్ణాంధ్ర స్వాప్నికుడు, నిర్విరామ శ్రామికుడిగా కీర్తి గడించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం విజన్ 2020 డాక్యుమెంటును రూపొందించారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసి సంపద సృష్టికి బీజం వేశారు. ఆయన రాష్ట్రాభివృద్ధికి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు యావత్ ప్రపంచ ఆర్థిక నిపుణులను ఆకర్షించాయి. హైదారాబాద్ లో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేశారు. ఐటీ ద్వారా పరిపాలనలో సంస్కరణల వేగాన్ని పెంచారు. హైదరాబాద్ ను ప్రపంచపటంలో నిలిపారు. ఎలక్ట్రానిక్ పరిపాలన, సుపరిపాలనతో హైటెక్ ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు ముద్రపడింది.

1998లో హైటెక్ సిటీని నిర్మించి హైదరాబాద్ ను సాఫ్ట్ వేర్ రంగానికి తలమానికంగా నిలిపారు. ఐటీ ఇండియన్ ఆఫ్ ది మిలినీయంగా అభివృద్ధి చెందడంతో చంద్రబాబు ఖ్యాతి అర్థమైంది.

విజన్‌తో అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు. విద్య, వైద్య రంగాల వికాసానికి బాటలు వేశారు. 19 ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి విద్యా సంస్థలు స్థాపించి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు. కోటి 11 లక్షల మంది సభ్యులతో డ్వాక్రాను దేశంలో మొదటి స్థానంలో నిలిపారు. జీనోమ్ వ్యాలీకి ముందుచూపుతో పునాది వేయడం ద్వారా కరోనా మహమ్మారికి వ్యాక్సిన్ కనుగొనడానికి మార్గం సుగమమైంది. ఒకప్పుడు ఇంద్రుడు పాలించిన అమరావతి నగరాన్ని హైదరాబాద్ ను మించేటట్టు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాజధాని, పోలవరం నిర్మాణం, ఏపీని తిరిగి నిలబెట్టడానికి తనే ఒక సైన్యంలా యుద్ధం చేస్తున్న సాధకుడు ఆయన. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఆయన ధ్యాస, శ్వాస. ఆయనొక పెర్ఫార్మర్, ఒక రిఫార్మర్. విశ్రాంతి అవసరంలేని, సమయం తెలియని నాయకుడు.

ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మ గౌరవ చిహ్నం అయితే, చంద్రబాబు తెలుగువారి ఆత్మ విశ్వాస ప్రతీకగా నిలిచారు. రాష్ట్ర విభజన అనంతరం కారు చీకట్లలోనూ కర్తవ్యపాలన చేసి శిథిలమైన నవ్యాంధ్రను ఐదేళ్లలో శిఖరాగ్రానికి చేర్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో తానే మొదటి కూలీనంటూ పరిపాలన ప్రారంభించారు. ఒక్కరోజు కూడా విశ్రమించకుండా దార్శనికతతో భవ్యభవితకు బలమైన పునాది వేశారు. కష్టాల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని ఒడ్డుకుచేర్చడానికి ఒక కర్మయోగిలా కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. కూర్చోవడానికి కుర్చీ లేదు, సమావేశాలకు వేదికలు లేవు. బస్సులో పడుకొని పరిపాలన సాగించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించారు.

ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే ఏపీని ఆదర్శంగా నిలిపారు. పెట్టుబడులు పెట్టడానికి దేశంలోనే వ్యాపార అనుకూల రాష్ట్రాల్లో మొదటిస్థానంలో నిలిపారు. ఆయన ఒక్క పిలుపునకు స్పందించి రైతులు రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూములు ఇవ్వడం గర్వకారణం. ఇది ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరగలేదు. ప్రజాహితానికి సంబంధించి రేపటి ఆలోచన ఏదైనా నిన్ననే స్వప్ని%శీ%చి నేడే అంది పుచ్చుకొనే నాయకుడు, దార్శనికుడు. ఆయన హయాంలో సాధించిన గ్రోత్ ని, చూపించిన ఫలితాలు ఏ కొలతతో కొలవగలం? భారతీయులు మనసు పెట్టి 18 గంటలు కష్టపడతారని తెలుసు.. కానీ ఒక ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి అంతకంటే ఎక్కువ శ్రమ పడతారని ఊహించలేదంటూ ఎయిర్ బస్ ఛైర్మన్ ఇచ్చిన కాంప్లిమెంట్ ఒక్కటి చాలు.

విద్వేష పాలకులు విధ్వంసం చేసిన రాష్ట్ర రూపురేఖలు వేగంగా మార్చాలన్న ఆతృత చంద్రబాబుది. ఆదాయం పెంచుకోవడానికి మౌలికవసతుల కల్పన, మానవ వనరుల అభివృద్ధికి గల అవకాశాలను తెలుసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వ పది నెలల పాలనలోనే 60 కి పైగా కంపెనీలు రూ.6లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి. ఈ పరిశ్రమల ద్వారా 5 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. పరోక్షంగా లక్షలాది మందికి జీవనోపాధి లభిస్తుంది. వృద్ధాప్య పెన్షన్ ను రూ.4వేలకు పెంచారు. దీపం పథకం, అన్నా క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించారు. డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు. పెద్దఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేశంలో అతివేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలిపారు. పది నెలల్లోనే రాష్ట్రం 8.21 శాతం వృద్ధి సాధించడం గర్వించదగ్గ విషయం. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా వృద్ధిరేటులో దేశంలో రెండవ స్థానంలో నిలిచింది. పి-4 విధానం ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సమాజంలో సంపన్నులుగా ఉన్న పది శాతం మంది చేయూత ద్వారా అట్టడుగున ఉన్న ఇరవై శాతం మందిని ఆర్థికంగా పైకి తీసుకురావడమే పీ-4 విధానం. సంపన్నులు పేదలను అక్కున చేర్చుకునే మార్గదర్శకులుగా నిలవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆయన చేసిన విజ్ఞప్తులకు బాగానే స్పందన లభిస్తోంది.

జాతీయ రాజకీయాల్లో చంద్రబాబు బలమైన ముద్ర వేశారు. 1996%-%1998 మధ్య యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలోనూ, ఆ తర్వాత వాజపేయి ప్రభుత్వంలోనూ ఆయన ప్రధాన భూమిక పోషించారు. దేశ రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్న అతి కొద్దిమంది సీనియర్ నాయకుల్లో చంద్రబాబు ఒకరు. అనేక మంది ఆర్థిక వేత్తలు, సాంకేతిక నిపుణులు, జర్నలిస్టులు, యూకే, అమెరికా యూనివర్సిటీల్లో పలువురు పరిశోధకులు తాము రాసిన పుస్తకాల్లో చంద్రబాబును గొప్పగా ప్రశంసించారు. అమెరికా అధ్యక్షుడు క్లింటన్ కూడా మై లైఫ్ చంద్రబాబు తనను హైటెక్ సిటీకి ఆహ్వానించి అబ్బురపరిచిన విషయాన్ని రికార్డు చేశారు. బిల్‌గేట్స్ వంటి వారు చంద్రబాబు తన మిత్రుడని చెప్పడం విశేషం. రాజకీయాల్లో తన భవిష్యత్‌ను తనకు తాను నిర్మించుకున్నారు. ఆయన ఎమ్మెల్యే అయ్యేనాటికి మోదీ ఆర్‌ఎస్‌ఎస్‌లో విభాగ్ ప్రచారక్ మాత్రమే. 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఆ తర్వాత ఆరేళ్లకుగాని మోదీ ముఖ్యమంత్రి అయ్యారు. ఒక ప్రాంతీయ పార్టీని బలమైన శక్తిగా నిలిపిన ఘనత ఆయనదే. అనేకమంది నేతలతో పోలిస్తే అత్యంత ప్రజాస్వామికవాదిగా చంద్రబాబు పేరు తెచ్చుకున్నారు. తన వయసును, ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా నిత్యం ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం చేస్తున్నారు. జాతికోసం, ప్రగతి కోసం 47 ఏళ్లుగా నిరంతరం శ్రమిస్తున్న ఆ మహానాయకుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ తెలుగు ప్రజల తరపున, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది అభిమానుల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



- మన్నవ సుబ్బారావు
గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్

## మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకం

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి నామినేటెడ్ పదవుల భర్తీని కూటమి ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది. కేటాయించిన 30 స్థానాల్లో.. 25మంది తెదేపా నాయకులు, నలుగురు జనసేన, ఒక భాజపా నేతకు నామినేటెడ్ పదవులు దక్కాయి.

అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని ప్రభుత్వం స్పష్టం చేసింది. త్వరలోనే మిగతా మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

| S No | Constituency | AMC | Name of the Chairman | Party |
|---|---|---|---|---|
| 1 | Pulivendula | Simhadripuram | Bandi.Ramasura Reddy | TDP |
| 2 | Kakinada City | Kakinada | Batchu Sekhar | TDP |
| 3 | Undi | Akividu | Bolla Venkatarao | TDP |
| 4 | Prathipadu (Guntur) | Prathipadu | Bondalapati Amareswari | JSP |
| 5 | Ichapuram | Ichchapuram | Budha Manichandhra Prakash | TDP |
| 6 | Yerragondapalem (SC) | Y. Palem | Chekuri Subba Rao | TDP |
| 7 | Gannavaram (SC) | Ambajipeta | Chitturi Srinivas | TDP |
| 8 | Tanuku | Attili | Dasam Prasad | JSP |
| 9 | Chandragiri | Pakala | K. Sudhakaraiah | TDP |
| 10 | Punganur | Somala | Karanam Srinivasulu Naidu | TDP |
| 11 | Puthalapattu (SC) | Bangarupalem | Karriyavula Bhaskar Naidu | TDP |
| 12 | Banaganapalle | Banaganapalli | Katreddy Mallikarjun Reddy | TDP |
| 13 | Nandigama (SC) | Kanchikacherla | Koganti Venkatasatayanarayana | TDP |
| 14 | Avanigadda | Avanigadda | Kolluri Venkateswararao | TDP |
| 15 | Penamaluru | Vuyyuru | Konda Praveen Kumar | TDP |
| 16 | Paderu (ST) | Paderu | Machala Manga Thalli | BJP |
| 17 | Rajahmundry Rural | Rajahmundry | Marni Vasudev | TDP |
| 18 | Kovvur (SC) | Kovvuru | Nadella Sriram Chowdary | TDP |
| 19 | Mylavaram | Vijayawada | Narra Vasu | TDP |
| 20 | Pedana | Malleswaram (H.Q) Bantumilli. | Odugu Tulasi Rao | TDP |
| 21 | Railway Kodur | Koduru | Pagadala Varalakshmi | JSP |
| 22 | Anakapalle | Anakapalli | Patchikura Ramu | TDP |
| 23 | Mylavaram | Mylavaram | Ponakalla Navyasri | JSP |
| 24 | Madugula | Madugula | Puppala Appalaraju | TDP |
| 25 | Machilipatnam | Machilipatnam | S. G. N Venkata Durga Prasad (Kunche Nani) | TDP |
| 26 | Chandragiri | Chandragiri | S.Ghouse Basha | TDP |
| 27 | Unguturu | Bhimadole | Seshapu Seshagiri | TDP |
| 28 | Jammalamadugu | Jammalamadugu | Singamreddy Nageswara Reddy | TDP |
| 29 | Markapuram | Podili | Syed Imam Saheb | TDP |
| 30 | Gurajala | Piduguralla | Thuraka Veeraswamy | TDP |

# బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి

**- బీసీ సంక్షేమ మంత్రి సవిత**



అమరావతి (చైతన్యరథం): సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరే శలింగం పంతులు సమాజంలోని దురాచారాలు, మూఢ విశ్వాసాలపై పోరాడిన విప్లవ యోధుడని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి మంత్రి ఎస్.సవిత కొనియాడారు. అంటరానితనానికి వ్యతిరేకంగా సమాజంలో మార్పుకోసం కృషిచేశారని కొనియాడారు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చి బాలికలకు పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతూ వితంతు పునర్వివాహాలు జరిపించారు. తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవ చేశారని ప్రశంసించారు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగంతోనే మొదలైందన్నారు. సమాజ సేవ కోసం హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి తన యావదాస్తిని ఆ సంస్థకు రాసిచ్చారన్నారు. కందుకూరి వీరేశ లింగం పంతులు 130కి పైగా గ్రంథాలు రాశారన్నారు. వాటిలో రాజశేఖర చరిత్ర, సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఎంతో ముఖ్య మైనవన్నారు. తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా వీరేశలింగం పంతులు పేరు గాంచారన్నారు. నేటి యువతకు కందుకూరి వీరేశలింగం పంతులు మార్గదర్శులని, ఆశయ సాధనే లక్ష్యంగా అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# ఏపీ నుంచి హజ్ యాత్రకు 1630 మంది

**- ఈనెల 29 నుంచి ప్రయాణాలు ప్రారంభం**

**- ప్రభుత్వం తరపున ప్రత్యేక వసతి ఏర్పాట్లు**

**- న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఫరూక్**



అమరావతి(చైతన్యరథం): హజ్ – 2025 యాత్రకు రాష్ట్రం నుంచి యాత్రికుల ప్రయాణాలు ఈనెల 29 నుంచి ప్రారంభం అవుతాయని న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఒక ప్రకటనలో తెలిపారు. హజ్ యాత్ర ప్రయాణాలకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఏపి నుంచి మొత్తం 1630 మంది ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఇందులో 1170 మంది యాత్రికులు హైదరాబాద్ ఎంబార్కేషన్ నుంచి బయలుదేరుతున్నారని తెలిపారు. వివిధ దశల్లో హజ్ యాత్ర ప్రయాణ ప్రణాళిక ఖరారు అయిందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతలో మొత్తం 236 మంది ఈనెల 29 నుంచి మే 11 వరకు హైదరాబాద్ నుంచి మదీనా మునవ్వరాకు బయలుదేరుతారని పేర్కొన్నారు. రెండవ విడతలో 934 మంది మే 19 నుంచి 27వ తేదీ వరకు హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలుదేరనున్నట్లు వివరించారు. అలాగే బెంగళూరు ఎంబార్కేషన్ నుంచి 452 మంది హజ్ యాత్రికులు ఈ నెల 30 నుంచి మే 15వ తేదీ వరకు బెంగళూరు నుంచి మదీనా మునవ్వరాకు బయలు దేరుతారని తెలిపారు. హైదరాబాద్ ఎంబార్కేషన్, బెంగళూరు ఎంబార్కేషన్‌ల నుంచి హజ్ యాత్రకు బయలుదేరుతున్న ఆంధ్రప్రదేశ్ హజ్ యాత్రికు లకు వసతి సౌకర్యాలు కల్పించే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ఆదేశాల తో ఇదివరకే ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. తమ ఆరోగ్యరీత్యా హజ్ నిబంధనల మేరకు ప్రభుత్వం తరపున యాత్రికులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. హజ్

# అమరావతి రైతుల్లో ఎలాంటి అనుమానాలొద్దు

- రాజధానిపై కొందరు అపోహలు సృష్టిస్తున్నారు
- పరిశ్రమలు వస్తేనే భూముల ధరలు పెరుగుతాయి
- అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు సీఎం ఆలోచన
- విదేశీ ప్రతినిధులు రావాలంటే ఎయిర్‌పోర్ట్ అవసరం
- భూ సేకరణపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు
- ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో రాజధాని పూర్తి చేస్తాం
- పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి (చైతన్యరథం): అమరావతిపై కొంతమంది లేనిపోని అపోహలు సృష్టిస్తు న్నారని, భూములిచ్చిన రైతులకు ఎలాంటి అనుమానాలు వద్దని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. అమరావతిలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం, భూ సమీకరణపై రైతులకు మంత్రి మరోసారి స్పష్టత ఇచ్చారు. అమరావతి నిర్మాణం అంటే కేవలం మౌలి క వసతుల కల్పన మాత్రమే కాదని..జనాభా రావాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాల న్నా స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు జరగాలన్నారు. రైతుల భూముల ధరలు నిలవాలన్నా.. ధరలు పెరగాలన్నా పరిశ్రమలు ఏర్పాటు ముఖ్యమన్నారు. అమరావతిలో కాలుష్య భరి తమైన పరిశ్రమలు కాకుండా స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసి పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు కోసం విదేశీ పెట్టుబడిదారులు అమరావతికి రావాల్సి ఉంటుందని, అందు కోసమే ఫ్లైట్ కనెక్టవిటీ ఉండేలా ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణ యించినట్లు తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు 5 వేల ఎకరాల భూమి అవసరమవుతుందని పేర్కొన్నారు. అయితే దీనికోసం భూసేకరణ చేయాలా.. ల్యాండ్ పూలింగ్ చేయాలా అనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని వివరించారు. ఇప్పటికే అమరావతిలో 64 వేల కోట్ల పనులకు పరిపాలనా ఆమోదం లభించిందని, చాలా వరకూ టెండర్లు పూర్తయి పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఏడాదిలోగా అధికారుల నివాస భవనాలు పూర్తి చేస్తామని తెలిపారు. ఏడాదిన్నరలోగా ట్రంక్ రోడ్లు, రెండున్నరేళ్లలో లే అవుట్ రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

# మెప్మా ఇంటి వద్దకే సేవలకు స్పందన

- హోమ్ ట్రయాంగిల్‌లో 4,500కి పైగా సేవలు
- ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి
- సంస్థ ప్రతినిధులకు మెప్మా డైరెక్టర్ సూచన



తాడేపల్లి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో మంత్రి పి.నారాయణ పర్యవేక్షణలో మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భారత్ మార్చి 8న మార్కాపురం అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మెప్మా, హోమ్ ట్రయాంగిల్ సర్వీసెస్ యాప్‌ను లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బుధవా రం మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్‌భరత్ హోమ్ ట్రయాంగిల్ సంస్థ ప్రతినిధులతో తాడేపల్లి ప్రధాన కార్యాలయంలో సర్వీస్ సెక్టార్ సేవలపై పటిష్టమైన ప్రణాళికతో పాటు స్వయం సహాయక సంఘ మహిళల కుటుంబాలకు సుస్థిరమైన జీవనోపాధి, ఆర్థికాభివృద్ధి కోసం సమావేశం నిర్వహించారు.

హోమ్ ట్రయాంగిల్ సర్వీస్ సెక్టారులో ఎలక్ట్రీషియన్‌లు, బ్యూటీషియన్‌లు, ప్లంబర్లు, బార్బర్లు, కార్పెంటర్లు, హోమ్ అప్లయన్సెస్ కేటగిరీలలో ఇప్పటివరకు దాదాపు 12,500 మంది నమోదు అయ్యారు. ప్రస్తుతం దీనిలో సుమారు 4,500కి పైగా సేవలు అందిస్తున్నారు. ఈ సేవల ద్వారా రోజుకు రూ. 1,000 నుంచి రూ. 1,500కు పైగా సంపాదిస్తూ ఆర్థికంగా భరోసా పొందుతున్నారు. మిగిలిన వారికి కూడా తగిన శిక్షణ అందించి వారికి లబ్ధి చేకూరేలా పటిష్టమైన యాక్షన్ ప్లాన్ రూపొం దించి హోమ్ ట్రయాంగిల్ సంస్థ వారికి తగు సూచనలు ఇచ్చారు. హోమ్ ట్రయాం గిల్ ద్వారా అందిస్తున్న సేవలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఇంటి వద్దకే నాణ్య మైన సేవలు పొందటం ద్వారా ఎస్‌హెచ్‌జీ కుటుంబసభ్యులకు ఆర్థికంగా లబ్ధి చేకూరు తుంది. వీరి సేవలు ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన సేవలు అందిస్తున్నందుకు విని యోగదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సెక్టార్‌లోనూ అనూహ్యమైన స్పందన వస్తుందని, ఈ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తేజ్‌భరత్ కోరారు.

# చిత్తూరు జిల్లాలో హోమియోపతి కళాశాల

**- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ఆమోదం**

**- ప్రైవేట్ రంగంలో ఐదో కళాశాల**



అమరావతి (చైతన్యరథం): చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం ముత్తిరేవులలో శ్రీనివాస ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా హోమియోపతి కళాశాల ఏర్పాటుకు వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ఆయుష్ వైద్య విధానాలను ప్రాచు ర్యంలోకి తీసుకొచ్చేందుకు కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో చిత్తూరు జిల్లాకు కొత్త ప్రైవేట్ హోమియోపతి కళాశాల మంజూరైంది. ఇప్పటివరకు రాష్ట్రంలో నాలుగు హోమియోపతి కళాశాలలు మాత్రమే ఉన్నాయి. వెంకటేశ్వర హోమియోపతి మెడికల్ కాలేజ్, హాస్పిటల్ పేరుతో కొత్త ప్రైవేట్ కళా శాలలో ప్రతి సంవత్సరం 100 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. సొసైటీలో ఇప్ప టికే 50 పడకల ఆసుపత్రి ఉంది. అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాల లభ్యతను వివరంగా పరిశీలించిన తర్వాత మంత్రి ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపా రు. ఇప్పటివరకు రాష్ట్రంలో 7 హోమియోపతి కళాశాలలు ఉన్నాయి. ఐదున్నరేళ్ల బీహెచ్ఎంఎస్ కోర్సులలో ఏడాదికి 500 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు చేరు తున్నారు. వీటిలో గుడివాడ, రాజమండ్రి, కడపలోని 3 ప్రభుత్వ హోమియోపతి కళాశా లల్లో ఏడాదికి 120 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు. ప్రస్తుతం గుంత కల్లు, తిరుపతి, తాడేపల్లెగూడెం, విజయనగరంలో ఉన్న నాలుగు ప్రైవేట్ హోమియో పతి మెడికల్ కాలేజీలు యూజీ ప్రోగ్రామ్‌లో ఏడాదికి 400 మంది విద్యార్థులను చేర్చుకుంటున్నాయి. ప్రస్తుతమున్న ప్రతి హోమియోపతి కళాశాలలో రోజూ దాదాపు 250 మంది రోగులు అవుట్ పేషెంట్ సేవలు, 15 మంది రోగులకు ఇన్ పేషెంట్ సేవలు పొందుతున్నారు.

### నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం

ఆధునికాంధ్రకు బాటలు పరచిన నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు అని వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. వీరేశలింగం జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. సమాజంలోని దురాచా రాలను, మూఢ నమ్మకాలను తన రచనలతో దునుమాడిన సాహిత్యకారుడు..బాల్య వివాహాల నిర్మూలనకు, వితంతు పునర్వివాహాలకు నడుంకట్టిన గొప్ప సంఘ సంస్కర్త అని ప్రశంసించారు. తెలుగు జాతి పునరుజ్జీవన ప్రదాత కందుకూరి వీరేశలింగం చూపి న బాటలో నడుద్దాం..దేశ ప్రగతికి, భరత జాతి అభ్యున్నతికి పాటుపడదామని పిలు పునిచ్చారు.

## ఎంబీబీఎస్ పరీక్షల్లో కాపీయింగ్‌పై విచారణ

**- డీఎంఈకి మంత్రి సత్యకుమార్ ఆదేశం**

విజయవాడ(చైతన్యరథం): సిద్దార్థ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సప్లి మెంటరీ పరీక్షల్లో కాపీయింగ్‌పై వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఇందుకు సంబంధించి లోతైన విచారణ జరిపి సమగ్రమైన నివేదికను అందజేయాలని డీఎంఈ నరసింహంను ఆదేశించా రు. ఈ ఘటనకు దారితీసిన వ్యవస్థాగత, వ్యక్తిగత లోపాలపై దృష్టి సారించి తిరిగి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# నూతన విధానంలో మైనింగ్ లీజులు

- ఫస్ట్ ఇన్..ఫస్ట్ సర్వ్ విధానంలో మంజూరు
- క్రిటికల్ మినరల్స్ విషయంలో ప్రత్యేక పాలసీ
- ఉపాధి, రాష్ట్రాభివృద్ధికి అనుగుణంగా తీర్చిదిద్దుతాం
- అంతర్జాతీయస్థాయిలో మన మైనింగ్‌కు అవకాశాలు
- మైనింగ్ వ్యవస్థలో సమూల మార్పులు అవసరం
- వైసీపీ పాలనలో ఆ రంగంలో దోపిడీ జరిగింది
- గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి(చైతన్యరథం): మైనింగ్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి సరైన ప్రణాళికతో ముందుకు వెళితే అద్భుతాలు సృష్టించవచ్చని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశం సందర్భంగా మైనింగ్ రంగంలో ఉండే అవకాశాలను మంత్రి వర్గం ముందుంచారు. మైనింగ్ అనేది వ్యాపార వర్గాలకే అనుకోవడం సరికాదని, రాష్ట్ర జీడీపీ లో అది అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. రాష్ట్ర జీడీపీలో ప్రస్తుతం 3 నుంచి 4 శాతం మాత్రమే ఉన్నప్పటికీ.. 15 నుంచి 20 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్వావలంబనకు అండగా నిలుస్తుందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో మైనింగ్ శాఖలో తీసుకున్న అసం బద్ధ నిర్ణయాల కారణంగా మైనింగ్ వ్యవస్థ మొత్తం దోపిడీకి గురైందన్నారు. ఫలితంగా మైనింగ్ అంటేనే ప్రజల్లో, ప్రభుత్వ పెద్దల్లో చెడు అభిప్రాయం ఉందన్నారు. ఇలాంటి సమయంలో మైనింగ్ రంగాన్ని మొత్తాన్ని పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తద్వారా మెరుగైన మైనింగ్ పాలసీని ప్రజలకు అందించబోతున్నామని తెలిపారు.

**ఫస్ట్ ఇన్ ఫస్ట్ సర్వ్ విధానంలో మైనింగ్ లీజులు**

మైనింగ్ లీజు అప్లికేషన్స్ ఫస్ట్ ఇన్ ఫస్ట్ సర్వ్ విధానం ప్రారంభించాం. ఈ విధానం ఏడాది వరకు అమలులో ఉంటుంది. లీజు గ్రాంట్స్, రెన్యువల్, లీజు ట్రాన్స్‌ఫర్ కోసం 10 రెట్లుగా ఉన్న డెడ్ రెంట్‌ను 5 రెట్లకు తగ్గించాం. మైనింగ్ లీజుల కాల పరిమితిని 20 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాలకు పెంచడం ద్వారా అండగా నిలుస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా క్రిటికల్ మినరల్స్ పాలసీని రూపొందించబోతున్నాం. వినూత్న ఆలోచనలతో మైనింగ్ వ్యవస్థలో అద్భుతాలు సృష్టించవచ్చని, యువ పారిశ్రా మికవేత్తలను తయారుచేయొచ్చు. మన రాష్ట్రంలో ఉండే మేజర్, మైనర్, క్రిటికల్ మిన రల్స్‌తో విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు సృష్టించుకోవచ్చు. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి క్రిటికల్ మినరల్స్ సేకరణ, అభివృద్ధికి ఉపయోగపడేలా మన రాష్ట్రంలో క్రిటికల్ మినరల్స్ పాలసీ రూపొం దించడానికి మైనింగ్ శాఖ సన్నాహాలు చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా కీలక ఖనిజాలపై దృష్టి సారించలేదు. అందుబాటులో ఉండే వనరులను తవ్వుకుని అమ్ముకునే ధోరణి మారాలి..విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించడంతో పాటుగా మన వద్ద వనరులను ఇక్కడే ప్రాసెస్ చేయడం ద్వారా అంత ర్జాతీయ మార్కెట్‌ను అందిపుచ్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. మైనింగ్ రంగం లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, లీజు హోల్డర్లు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పరిస్థితిని ఉపయోగించుకుని విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవా లని సూచించారు.



# ఏపీకి అత్యధిక పతకాలు సాధించిపెట్టాలి

**- శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు**

**- ఖేలో ఇండియా జట్ల ఎంపిక ప్రారంభం**

విజయవాడ (చైతన్యరథం): ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులు అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర ఖ్యాతిని విస్తృతం చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అని మిని రవినాయుడు పేర్కొన్నారు. బీహార్‌లో మే 2 నుంచి 15 వరకు జరగనున్న 7వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించే కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్ జట్ల ఎంపిక ప్రక్రియను నగరంలోని ఐజీఎంసీ స్టేడియంలో బుధవారం ప్రారంభించారు. ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించేందుకు వచ్చిన బాలుర, బాలికల జట్ల ను పరిచయం చేసుకుని ప్రోత్సహించారు. ప్రతిభ, ప్రదర్శనలపైనే వారి భవిష్యత్ ఆధా రపడి ఉంటుందని, సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభు త్వం క్రీడాకారులకు కల్పిస్తున్న పథకాలు, పాలసీలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచు కుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడాకారులకు ప్రోత్సాహకాలను అం దించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అత్యధిక పతకాలు సాధిం చి రాష్ట్ర గౌరవాన్ని పెంచాల్సిన బాధ్యత క్రీడాకారులపైనే ఉందని సూచించారు.

**కందుకూరి పురస్కార గ్రహీతలకు సత్కారం**

తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా కందుకూరి విశిష్ట సేవా పురస్కారా నికి ఎంపికైన తిరుపతి జిల్లా టీడీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు శాంబోలు హరినా థ్, ఎస్వీ యూనివర్సిటీ కల్చరల్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి వివేక్‌ను బుధవారం శాప్‌చైర్మన్ రవినాయుడు తన చాంబర్‌లో సత్కరించారు.



# త్వరలో నంది అవార్డులు, నాటకోత్సవాలు





- నాటక రంగానికి పూర్వవైభవం తీసుకువస్తాం
- అవార్డుల ఎంపికలో పారదర్శకతకు పెద్దపీట
- నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు సన్నాహాలు
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- నాటకరంగ దినోత్సవంలో కందుకూరి పురస్కారాలు



విజయవాడ (చైతన్యరథం): నాటక రంగానికి కూటమి ప్రభుత్వం పూర్వవైభవం తీసు కువస్తామని, కవులు, కళాకారులను ప్రోత్సహించి వారిలో ప్రతిభకు సానపెట్టడమే మా ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర చలనచిత్ర, టీవీ నాటకరంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం 177వ జయంతిని పురస్కరించుకుని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బుధవారం తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి కందుకూరి పురస్కారాలను నాటక రంగ కళాకారులకు అందచేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి ముందుగా కందుకూరి వీరేశలింగం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లా డుతూ నాటకరంగ కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఈ ఏడాది నుంచి నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను పునఃప్రారంభించనున్నామని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కళారంగం అథఃపాతాళానికి పడిపోయిందని విమర్శించారు. ఎక్కడైతే కవులు, కళాకారులు సంతోషంగా ఉంటారో ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. యువత నాటక రంగంపై ఆసక్తి కలిగే విధంగా సాంఘిక, ఆధునిక నాటకాలకు పెద్దపీట వేయాలని అన్నారు రాష్ట్రంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు కేంద్రం ఇప్పటికే హామీ ఇచ్చిందని, రాజమహేంద్రవరం లేదా విజయవా డలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. నాటకరంగ అవార్డుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించామని, జ్యూరీ సభ్యులు కేవలం ఉత్తమోత్తములను ఎంపిక చేశారని తెలిపారు. ఇకపై ప్రతి ఏడాది కళాకారులను ప్రోత్స హించి నాటక రంగానికి మళ్లీ జీవం పోస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వం అందించే పెన్షన్‌ను కళాకారుల పెన్షన్‌గా అందించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. సమాచార, పౌర సంబంధాలు, రాష్ట్ర చలనచిత్ర, టీవీ నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ప్రతి ఏటా కందుకూరి వీరేశలింగం పంతులు గారి జయంతిని పురస్కరించుకుని తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రభు త్వం నిర్ణయించిందని తెలిపారు. అవార్డుల ఎంపికలో కష్టపడ్డ జ్యూరీ సభ్యులకు ధన్య వాదాలు తెలిపారు. నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ నాటక రంగానికి పండుగ మళ్లీ వచ్చిందన్నారు. కళలు బతికించేందుకు కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తానని మంత్రి దుర్గేష్ చెప్పారని తెలిపారు. నాటక రచయిత, ప్రముఖ సినీ రచ యిత, కందుకూరి పురస్కారాల ఎంపిక కమిటీ చైర్మన్ బుర్రా సాయిమాధవ్ మాట్లాడు తూ నాటక రంగానికి మంచి రోజులు వచ్చాయన్నారు. కళలకు ప్రాధాన్యత ఇస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్‌కు ధన్యవాదా లు తెలిపారు. అనంతరం జ్యూరీ సభ్యులను మంత్రి కందుల దుర్గేష్ ఘనంగా సత్కరిం చారు. రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్ఠాత్మక రంగస్థల పురస్కారం, 107 మందికి జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కార అవార్డులను ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్ఠాత్మక రంగస్థల పురస్కారాలు ఆరాధ్యుల వెంకటేశ్వర రావు(తెనాలి), కందిమళ్ల సాంబశివరావు(చిలకలూరిపేట), గుర్రాల రవికృష్ణ(నంద్యా ల)కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాటక సమాజాలు, నాటక రచయితలు, దర్శ కులు, సాంకేతిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 1 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

చైతన్యరథం

# తప్పుడు ప్రచారమే జగన్ పార్టీ అభిమతం

**• మండిపడ్డ రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



(చైతన్యరథం): తప్పుడు ప్రచారమే జగన్ పార్టీ అభిమతమని, ఫేక్ న్యూస్‌లతో జనంలో గందరగోళం చేస్తున్నారని రాష్ట్ర మంత్రి సంధ్యారాణి మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో అనేక విధ్వంసాలు సృష్టించిన జగన్ ఎన్నికల్లో ఓడిపోయినా సిగ్గులేకుండా ఫేక్ ప్రచారాలు చేస్తూ ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మరోఛాన్స్ అంటూ కుట్రపూరిత ప్రచరాలు చేస్తూ విషపురాతలు రాయిస్తూ ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. టీటీడీ గోశాలపై తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా ప్రజల మనోభావాలతో ఆటలాడుతున్నారని అన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ వైసీపీ నాయకులు, కొంతమంది రాజకీయ నిరుద్యోగులు చేసిన హడావిడి అంతా ఇంతా కాదని, ప్రమాదం కారణంగానే పాస్టర్ మృతి చెందారని తెలియగానే ఎక్కడి వారు అక్కడ సైలెంట్ అయిపోయారని అన్నారు. తన అవసరాల కోసం ఢిల్లీలో కేంద్ర పెద్దల కాళ్లు పట్టుకునే జగన్... మరోసారి డబుల్ గేం ఆడి ముస్లింలను మోసం చేశారని అన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లుపై గోడమీద పిల్లిలా వ్యవహరించిన జగన్... లోక్‌సభలో ఒకలా, రాజ్యసభలో మరోలా వ్యవహరించారని, లోక్‌సభలో వ్యతిరేకించిన వైసీపీ ఎంపీలు, రాజ్యాసభలో అనుకూలంగా ఓటేశారని అన్నారు. మతాల మధ్య, ప్రాంతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ చలికాచుకునేందుకు జగన్ ప్రయత్నం చేస్తున్నారని, గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లు ఇచ్చి గట్టిగా బుద్ధి చెప్పినా ఆయనలో ఏమాత్రం మార్పు రాకపోవడం బాధారకమన్నారు. కనీస ప్రతిపక్ష హెూదా కూడా ప్రజలు మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి ఇవ్వలేదని, ప్రజలు మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.

**దళిత గిరిజనుల అభివృద్ధికి జగన్ చేసింది శున్యం**

ఐదేళ్ల వైసీపీ పాలనలో దళిత గిరిజనులకు జగన్ చేసింది శూన్యమని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.33 వేల కోట్లు దారిమళ్లించారని అన్నారు. ఎస్టీ, ఎస్సీ పధకాలను రద్దు చేసిన ఘనుడు జగన్ అని మండిపడ్డారు. బటన్ నొక్కే డ్రామాలతో ప్రజలను మభ్యపెట్టి దగా చేశారని, అంబేద్కర్ విదేశీ విద్యకు, అంబేద్కర్ పేరును తొలగించి... జగన్ పేరు పెట్టుకుని అంబేద్కర్‌ను అవమానించారని అన్నారు. పాఠశాలలను, విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, గత ఐదేళ్లలో రోడ్లను, భవనాలను, కార్యాలయాలను సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదరికం లేని సమాజం కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగానే పీ4 విధానంలో ప్రజల్ని సంపన్నులను చేసేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు.

# కష్టపడి పనిచేస్తేనే తగిన గుర్తింపు : ఎంపీ కలిశెట్టి



ఎచ్చెర్ల (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, ప్రజల సమస్యలు కోసం నిస్వార్ధంగా పని చేయాలన్నారు. కావాల్సిన పదవులు దక్కాలంటే పార్టీ కోసం నిజాయితీగా పని చేయాలని, అధిష్ఠానం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తింస్తుందన్నారు. అదేవిధంగా ప్రతి నాయకుడు, కార్యకర్తలు ప్రజలు మన్ననలు పొందాలని, ప్రజా సమస్యలు తీర్చటంలో నిరంతరం ముందండాలన్నారు. పార్టీ కోసం పని చేయకుండా అడ్డదారిలో పదవులు కోసం ఆరాటం పడొద్దని, చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలు, ఆలోచనలకు ధీటుగా పార్టీని, పార్టీ కార్యక్రమాలను, ప్రజల్లోకి తీసుకొనివెళ్ళాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఎప్పుడూ పార్టీకి మొదటి ప్రాధాన్యం అని, ఎవరికి కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ ఏ కార్యక్రమం తలపెట్టిన విజయవంతం చేయాలని, రాష్ట్ర ప్రజలు వంద శాతం నమ్మి మనకి బాధ్యతాలు అప్పగించారని, మనం కూడా అంతే బాధ్యతగా వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీతో పాటు పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : పడాల భూదేవి

పాలకొండ (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నియోజకవర్గ పడాల భూదేవి వ్యాఖ్యానించారు. బుధవారం నియోజకవర్గ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై ప్రత్యేకంగా చర్చించి రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అంశాలపై నాయకులకు దిశానిర్ధేశం చేశారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భూదేవి తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : తోయక జగదీశ్వరి



కురుపాం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు మంచి స్పందన లభించింది. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వచ్చి వినతులను సమర్పించారు. ప్రతిఒక్కరి సమస్యను ఆలకించి సంబంధిత అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.

**మెగా మెడికల్ క్యాంప్ పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్వరి**

పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో బుధవారం యూనిక్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే బిపి, షుగర్ టెస్టులను చేయించుకున్నారు. మెడికల్ క్యాంపుకి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను వైద్య సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్‌రావు, కలిసేటి కొండయ్య, నాయకులు కోలా రంజిత్ కుమార్, వెంపటాపు భారతి, వైద్యులు భవాని, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ స్టేడియానికి భూమి కేటాయించాలి : జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



అల్లూరి సీతారామరాజు (చైతన్యరథం) : జిల్లా కేంద్రంలో పాడేరు అరకు పరిసరాల ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి 15 ఎకరాలు భూమి కేటాయించాలని అలాగే క్రీడాకారుల నైపుణ్య శిక్షణ కోసం అల్లూరి జిల్లా కేంద్రంలో క్రికెట్ స్టేడియంకు పది ఎకరాలు భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... గిరిజన ప్రాంత అభివృద్ధికై క్రీడాకారుల నైపుణ్యం కోసం క్రికెట్ స్టేడియం ఏర్పాటుకై ఏసీఏ వాళ్లతో ఇప్పటికే మాట్లాడమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్లి ఉన్నామని దీనికి సానుకూలంగా లోకేష్ స్పందించారని అధికారులు భూమి కేటాయిస్తే వెనువెంటనే క్రికెట్ స్టేడియం పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కట్టినట్లయితే వేలాది భక్తులు ఈ ప్రాంతంలో వారి భక్తి భావం చాటుకోవడానికి సదా అవకాశం కలుగుతుందని ఇప్పటికే టీటీడీ ఈవోతో మాట్లాడి ఉన్నామని అయితే భూమి ఇంకా కేటాయించ పోవడం వల్ల కొంత ఆలస్యం జరుగుతుందని అల్లూరి జిల్లా కేంద్రంలో కట్టే క్రికెట్ స్టేడియం ధర్మశాల తరహాలో ఉంటుందని జిల్లా కలెక్టర్ వెంటనే రెవిన్యూ సిబ్బందితో మాట్లాడి క్రికెట్ స్టేడియంకు అలాగే వెంకటేశ్వరస్వామి ఆలయానికి భూములు కేటాయించాలని కోరగా వెంటనే రెవిన్యూ అధికారులతో చర్చించి భూములు కేతయింపుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ దినేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ శ్రావణ్ కుమార్ వెంట టీడీపీ నాయకులు బాకురు సర్పంచ్ వెంకటరమణరాజు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అందిబ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్, పిఎసిఎస్ మాజీ హుకుంపేట అధ్యక్షులు రాంబాబు, మహిళా నాయకురాలు కళ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ త్రినాథ్, కిలో లైకోన్ ప్రసాద్, మురళి మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు రాంబాబులు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో టీసీఎస్‌కు 21.16 ఎకరాల కేటాయింపు




విశాఖపట్నం (చైతన్యరథం): ప్రఖ్యాత ఐటి దిగ్గజం టీసీఎస్‌కు విశాఖలో 21.16 ఎకరాలను కేటాయిస్తూ రాష్ట్రప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ఎన్నికల హామీని నెరవేర్చేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. మంత్రి లోకేష్ గతఏడాది అక్టోబర్‌లో ముంబయ్ లోని టిసిఎస్ హౌస్ ను సందర్శించి తమ రాష్ట్రంలో డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌కు విజ్ఞప్తిచేశారు. ఆ తర్వాత టిసిఎస్ ప్రతినిధులతో నిరంతర చర్చలు సాగించి చివరకు విజయం సాధించారు. విశాఖలో టిసిఎస్ డెవలప్ మెంట్ సెంటర్ కోసం ఆ సంస్థ రూ.1370 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనిద్వారా యువతకు 12వేల ఐటి ఉద్యోగాలు లభించనున్నాయి. ఐటి ఇన్వెస్టిమెంట్స్ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. విశాఖ నగరాన్ని ఐటి హబ్‌గా మార్చడానికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిలో టిసిఎస్ గేమ్ ఛేంజర్ కాబోతోంది. ఆంధ్రప్రదేశ్ ఐటీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. విశాఖలో డాటా సెంటర్ల ఏర్పాటుకు ప్రముఖ సంస్థలు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ప్రభుత్వ నిర్వాకంతో ఐటి హిల్స్ నుంచి పారిపోయిన కంపెనీలన్నీ ఒక్కొక్కటిగా రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయి. రాష్ట్ర ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చుతున్నాయి. ఫలితంగా గత 10నెలల్లో 8లక్షల కోట్ల పెట్టుబడులు, 5లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు వివిధ పారిశ్రామిక సంస్థలు ముందుకొచ్చాయి. బడా సంస్థలను ఆకర్షించేందుకు వివిధరకాల ప్రోత్సాహకాలు ఇవ్వడం ప్రభుత్వాల వ్యూహంలో భాగం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గతంలో గుజరాత్ సిఎంగా పనిచేసే సమయంలో టాటా మోటార్స్‌ను గుజరాత్‌లోని సనంద్‌కు తీసుకెళ్లేందుకు 99 పైసలకు భూమిని కేటాయించారు. ఇది గుజరాత్‌లోని ఆటో పరిశ్రమకు ఒక మైలురాయిగా నిలిచింది. అదేతరహాలో ఎపిలో టిసిఎస్ కు భూములు కేటాయించి ఐటి పరిశ్రమకు జవసత్వాలు నింపేందుకు కృషి జరుగుతోంది. గత అయిదేళ్లుగా రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన ఐటిరంగానికి పునర్జీవం పోసే దిశగా మంత్రి లోకేష్ చర్యలు చేపట్టారు. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన ఐటి, ఎలక్ట్రానిక్స్ పాలసీలను ప్రకటించారు. దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా అత్యుత్తమ ప్రోత్సాహకాలతో 2024-29 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ తయారీ విధానం, ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్ అండ్ డిస్ప్లే ఫ్యాబ్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండబ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీలను ప్రకటించారు.

గతేడాది అక్టోబర్ 25 నుంచి వారంరోజుల పాటు అమెరికాలో పర్యటించారు. సిలికాన్ వ్యాలీ, సీటెల్, న్యూయార్క్‌తో సహా ప్రధాన యూఎస్ నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. ఎపిలో పెట్టుబడి అవకాశాలపై ప్రపంచస్థాయి టెక్నాలజీ సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చలు జరిపారు. టెస్లా, గూగుల్, యాపిల్, అడోబ్, మైక్రోసాఫ్ట్, ఫాల్కాన్ ఎక్స్, సేల్స్ ఫోర్స్, జడ్ స్కాలర్ వంటి 100 ప్రముఖ కంపెనీల ప్రతినిధులను కలిసి రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు గల అనుకూలతలను వివరించారు.

## అర్జీలు పరిష్కారాన్ని అధికారులు బాధ్యతగా తీసుకోవాలి : చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): ప్రజాదర్బార్‌కు వచ్చే ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. ప్రజల ఇబ్బందులు తీర్చడమే కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యమని, ఆ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. వినుకొండ పట్టణంలోని చీఫ్‌విప్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్ సందర్భంగా బుధవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను నేరుగా విన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకునే దిశగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రెవెన్యూ, డ్రైనేజీ, నీటి సరఫరా, మౌలిక సదుపాయాలు, గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఎక్కువగా వినతులు వచ్చాయన్నారు. మొత్తం 94 అర్జీలు స్వీకరించామని తెలిపారు. వీటి అన్నింటినీ పరిశీలించి, పరిష్కారాలు సూచించామన్నారు. నీటి సమస్యలు, డ్రైనేజీ బ్లాకేజీపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి భూ రికార్డులు సరిచేయడంపైనా వేగంగా స్పందించాలన్నారు. కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల్లో పల్నాడు ప్రాంత కరవు తీర్చడం ప్రధానంగా ఉందని.. ప్రతి గ్రామంలో సాగునీరు, తాగునీరు అందించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రజల నమ్మకమే కూటమి ప్రభుత్వం బలమని, వారి సమస్యలు పరిష్కరించడం ద్వారా వినుకొండ నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.

## పట్టు వదలని పెమ్మసాని... గుంటూరుకు ఈఎస్ఐ హాస్పిటల్



గుంటూరు (చైతన్యరథం): పట్టు వదలని విక్రమార్కుడైన పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు జిల్లాకు మరో రూ.100 కోట్ల ప్రాజెక్ట్‌ను మంజూరు చేయించారు. చేతి దాకా వచ్చిన హాస్పిటల్‌ను మరో రాష్ట్రం తన్నుకు పోకుండా అడ్డుపడ్డారు. ఉచిత ప్రాతిపదికన భూ కేటాయింపు జరపాలన్న ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి మరీ మంత్రి వర్గ సమావేశంలో ఆమోదింపచేసుకున్నారు. ఫలితంగా గుంటూరు జిల్లా పరిధిలోని సుమారు లక్షకు పైగా కార్మికులకు ఉపయోగపడేలా వంద పడకలతో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి త్వరలో పునాదిరాయి పడనుంది. 2024, సెప్టెంబర్‌లో కార్మిక శాఖ కేంద్ర మంత్రి మన్సూఖ్ మాండవీయాతో పెమ్మసాని తొలుత లేఖ రాసి, సంప్రదించారు. గుంటూరు కార్మికుల సమస్యలు, ఇబ్బందుల గురించి మాండవియాకి సవివరంగా తెలియజేసిన పిదప కేంద్ర మంత్రి స్పందిస్తూ ఈఎస్ఐ హాస్పిటల్‌ను గుంటూరుకు మంజూరు చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యం : నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా ప్రతి బుధవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని మాజీమంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. బుధవారం అమర్తలూరు మండలంలో పబ్లిక్ గ్రీవెన్స్‌సెల్‌కు విశేష స్పందన లభించిందన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరిగిందని, వీలైనంత త్వరగా ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఆ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

**వ్యవసాయ యంత్రీకరణ పరికరాల అందజేత**

అమర్తలూరు మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ యాంత్రీకరణ కింద విత్తన గొర్రులు, ఎదగొర్రులు, తైవాన్ స్ప్రేయర్లు, బండ్ ఫార్మర్, రోటవేటర్, పవర్ టిల్లరు మొదలైన పరికరాలను రాయితీపై రైతులకు ఆనందబాబు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా అమర్తలూరు మండలం మొత్తం మీద వివిధ పరికరాల క్రింద 49 అప్లికేషన్లుకు సంబంధించి మొత్తం రూ.24,49,380 కాగా వీటికి వ్యవసాయశాఖ రాయితీ రూ.9,74,550 ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కష్టాన్ని, ఆలోచనల్ని అధికారులు గుర్తించకపోతే ఎలా? : మాజీమంత్రి ప్రత్తిపాటి

- సమస్య పరిష్కరించకుండా చేసినట్టు ప్రజల్ని నమ్మించి చంద్రబాబు కష్టంపై నీళ్లు చల్లకండి
- తమ సమస్యను రైతులు గుర్తించే వరకు అధికారులు ఉదాసీనంగా ఉంటే ఎలా?
- ప్రజాసమస్యల పరిష్కారవేదికలపై ప్రజలిచ్చే అర్జీల పరిష్కారంపై అధికారుల తీరుపై అసహనం వ్యక్తం



చిలకలూరిపేట (చైతన్యరథం): గత ప్రభుత్వ భూ తప్పిదాలు.. రెవెన్యూ సమస్యలు నేడు రైతుల మెడకు చుట్టుకొని వారిని ఇబ్బంది పెడుతున్నాయని, ప్రజల సమస్యల్ని సరైన విధంగా పరిష్కరించకుండా, చేసినట్టు ప్రభుత్వాన్ని నమ్మించే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల్ని అధికారులకు తెలియచేస్తామని, అలానే మీ దృష్టికి కొన్ని సమస్యలు వస్తాయని, అవన్నీ కచ్చితంగా పరిష్కరించబడితేనే మీకు, మాకు, ప్రభుత్వానికి ప్రజల్లో మంచిపేరు వస్తుందనే వాస్తవాన్ని అధికారయంత్రాంగం గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. నాదెండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న మాజీమంత్రి దృష్టికి రైతులు తమ భూములు నిషేధిత జాబితాలో చేర్చడంపై ఫిర్యాదు చేశారు. రైతులు తెలియచేసిన సమస్యపై ప్రత్తిపాటి తీవ్రంగా స్పందించారు. అప్పటికప్పుడే 17వేల ఎకరాల నిషేధిత జాబితాపై పల్నాడు కలెక్టర్‌ను ఫోన్‌లో సంప్రదించిన ఆయన సమస్య పరిష్కారంపై దృష్టిపెట్టి, రైతులకు న్యాయం చేయాలన్నారు. మాజీమంత్రి సూచనపై స్పందించిన కలెక్టర్, పూర్తి సమాచారం తెలుసుకొని సమస్య పరిష్కారానికి అన్నిచర్యలు తీసుకుంటానని చెప్పారు.

**దోపిడీ కోసమే 17 వేల ఎకరాల రైతుల భూములు నిషేధిత జాబితాలోకి చేర్చారు..**

గత ప్రభుత్వం చేసిన అసమగ్ర, అసంబద్ధ భూ సర్వేవల్ల ఒక్క నాదెండ్ల మండలంలోనే రైతుల భూములు 17 వేల ఎకరాలు నిషేధిత భూముల జాబితాలోకి (22ఏ, ఇనామ్) చేర్చబడ్డాయని, రైతులు సమస్యను గుర్తించేవరకు అధికారులు ఏంచేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుల సమక్షంలోనే ప్రత్తిపాటి సమస్యను పల్నాడు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నిషేధిత జాబితాలో చేర్చడంతో భూములు సాగుచేసుకోవడానికి అసలు హక్కుదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి కలెక్టర్‌ను కోరారు. సమస్యను మండలస్థాయి అధికారులు గుర్తించకపోవడంపై ప్రత్తిపాటి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**సమస్యలు పరిష్కరించకుండా చేసినట్టు నివేదికలు పంపడం సరైన పద్ధతి కాదు...**

ఒక ప్రణాళిక, సరైన ఆలోచన లేకుండా కేవలం మొక్కుబడిగా గత పాలకులు చేసిన భూ సర్వే రాష్ట్రవ్యాప్తంగా సమస్యల్ని తీసుకొచ్చిందన్నారు. జరిగిన దాని గురించి ఆలోచించకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి మనమేం చేయాలనే దానిపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలు ఇచ్చే అర్జీలను బుట్టదాఖలు చేస్తే సహించేది లేదని, అలానే సమస్యల్ని సరిగ్గా పరిష్కరించకుండా, పరిష్కారం చేసినట్టు ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి నివేదికలు పంపడం ఎంత మాత్రం సరైన పద్ధతి కాదని ప్రత్తిపాటి అధికారయంత్రాగానికి స్పష్టం చేశారు.

**ప్రజలకు న్యాయం చేస్తేనే అధికారులకు, ప్రభుత్వానికి ప్రజల్లో మంచిపేరు..**

చేయగలిగే పనులు చేయకుండా, కాలయాపనతో ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేయవద్దని, చంద్రబాబు కష్టాన్ని అధికారులు కూడా అర్థం చేసుకోవాలని ప్రత్తిపాటి హితవుపలికారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని తెలిసి, ప్రజలు పనులు మానుకొని దూరాభారాల్ని భరిస్తూ తమ సమస్యలు పరిష్కరిస్తారనే నమ్మకంతో వస్తారని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. సాంకేతిక ఇబ్బందులు, క్షేత్రస్థాయి సమస్యలున్నా.. వాటిని అధిగమించే ప్రయత్నం చేయాలన్నారు. గ్రీవెన్స్ అంటే తమ సమస్యలు కచ్చితంగా పరిష్కారం అవుతాయనే నమ్మకం, విశ్వాసం ప్రజల్లో కలిగేలా అధికారులు వారికి న్యాయం చేస్తేనే మీతోపాటు పాలకులకు మంచి పేరు వస్తుందని మాజీమంత్రి స్పష్టం చేశారు.

## గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలి : యార్లగడ్డ

- ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే సహించేదిలేదు



హనుమాన్‌జంక్షన్ (చైతన్యరథం): గ్రామాల అభివృద్ధికి స్థానికులతో పాటు ఆయా గ్రామాల నుంచి పలు ప్రాంతాలకు ఉద్యోగనిమిత్తం వలస వెళ్లిన వాళ్ళు సహకరించాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. బాపులపాడు మండలం అంపాపురం లో బుధవారం ఉదయం పర్యటించిన ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎంపీ కెవిపి రామచంద్రరావు ఎంపీ నిధులు, గ్రామపంచాయతీ నిధులు రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఊర చెరువు గట్లు పటిష్టపరిచే కార్యక్రమాన్ని బుధవారం ఉదయం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ... 2005 నుండి తనకు కెవిపితో పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు. గ్రామాభివృద్ధికి కెవిపి కృషి అభినందనీయమన్నారు. రాజకీయాలలో ఇమడ లేవు రాజకీయాలు వద్దని అప్పట్లో తనకు కేవిపి రామచంద్రరావు సలహా ఇచ్చినట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. కోల్ ఇండియా చైర్మన్ను గన్నవరం అభివృద్ధికి నిధులు అడగ్గా సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. గ్రామాల అభివృద్ధికి గ్రామస్తులు అందరూ సహకరించాలన్నారు. అంపాపురం గ్రామ ప్రజలకు ఏ అవసరం వచ్చినా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో మరో సంవత్సరంన్నర కాలంలో 300 పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని వివరించారు. పారిశ్రామికవాడకు పక్కనే 470 ఎకరాలు ఎస్సైండ్ భూమి ఉండగా దాన్ని సేకరించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టినట్లు తెలిపారు. మల్లవల్లిలో అందరికి ఇల్లాస్థలాలు ఇస్తామని అభయం ఇచ్చారు.

## ప్రజాదర్బార్ నిర్వహించిన భాష్యం ప్రవీణ్



పెదకూరపాడులో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నిర్వహించారు. స్వయంగా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

చైతన్యరథం

# గ్రామాల అభివృద్ధి చేయడమే ధ్యేయం : గోరంట్ల

- రూ.1.8 కోట్లతో నిర్మించిన రహదారి, డ్రైనేజీలు ప్రారంభించిన ఎమ్మెల్యే



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. స్థానిక రాజీవ్‌నగర్‌లో రూ. 1.08 కోట్లతో నిర్మించిన ప్రధాన రహదారి, డ్రైనేజీలు, మరో 8 సీసీ రోడ్లను మంగళవారం ఆయన ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా నిర్వహించిన సభలో గోరంట్ల మాట్లాడుతూ ఈ ప్రాంతంలో త్వరలోనే వ్యవసాయ కళాశాల రాబోతుందని, స్థానికుల సౌకర్యం కోసం పాఠశాలలతో పాటు రైతు బజార్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. టిడ్కో గృహ సముదాయంలో అనర్హులను గుర్తించి అర్హులకు కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్లను రాజీవ్‌నగర్ వాసులు ఘనంగా సత్కరించారు. అనంతరం హైవే నుంచి సాయిబాబా గుడి వరకు నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఎర్ర కొండపై డ్రైన్ల నిర్మాణం కోసం పలువురు వినతిపత్రం అందజేయగా డ్రైన్ల నిర్మాణానికి, వడ్డెర్లకు కమ్యూ నిటీ హాల్ నిర్మాణానికి నిధులుమంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్య దర్శి జి.వెంకట్రావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు పం దూరి అప్పారావు, మండలాధ్యక్షుడు ఎం.శివసత్యప్రసాద్, వాసిరెడ్డి రాంబాబు, మార్ని వాసుదేవరావు, ఆళ్ల ఆనందరావు, పిన్నంటి ఏకబాబు, నీలి కోటేశ్వరరావు, యడ్ల మహేష్, బీరా ప్రకాష్, షేక్ అసీనా, ఒం టెద్దు స్వామి, పన్నాల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

**వ్యవసాయ యంత్ర పరికరాల అందజేత**

మండలంలోని రాజవోలు గ్రామంలో సబ్సిడీతో కూడిన పలు వ్యవసాయ యంత్ర పరి కరాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవ సాయ యాంత్రీకరణకు ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయలేదని, ధాన్యం కొనుగోళ్ల తరువాత రైతులకు 3నుంచి 4నెలల వరకు సొమ్ము జమ చేసేదికాదని, ప్రస్తుత ప్రభుత్వం ధాన్యం అమ్మి న 24గంటల్లోపే రైతుల ఖాతాకు సొమ్ములు జమ చేస్తోందన్నారు. జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు మాట్లాడుతూ జిల్లాలో రూ. 3.92 కోట్ల సబ్సిడీతో వ్యవసాయ యంత్ర పరికరాల ను రైతులకు అందజేస్తోందన్నారు. రైతులంతా భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్య క్రమంలో మార్ని వాసుదేవరావు, మత్యేటి శివస త్యప్రసాద్, గాలి వెంకటేశ్వరరావు, నిమ్మలపూడి రామకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాపరావు, డీఎంపీడీ వో సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఏడీఏ శ్రీనివాసరెడ్డి, ఏవో భీమరాజు, ఏఈవోలు పాల్గొన్నారు. అలాగే రాజవోలు జడ్పీ హైస్కూల్లో గోరంట్ల శాంతారాం జ్ఞాపకార్థం జీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును టీడీపీ హెల్త్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్‌తో కలిసి ఎమ్మెల్యే గోరంట్ల ప్రారం భించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కోస్తా, రాయలసీమకు వర్షసూచన



అమరావతి (చైతన్యరథం): ఓ వైపు ఎండలు, మరో వైపు వర్షాలు వెరసి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విభిన్న వాతావరణం నెలకొంది. ఇదే పరిస్థితి మరో రెండు మూడు రోజులు కొనసాగే అవకాశం ఉందని, రెండు రాష్ట్రాల్లోనూ ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడనున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు ఏపీలోని కోస్తా, యానాం, రాయలసీమ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

**జార్ఖండ్ మీదుగా ద్రోణి**

బీహార్ నుంచి ఉత్తర తీరప్రాంత ఏపీ వరకు ఏర్పడిన ద్రోణి జార్ఖండ్ మీదుగా సిక్కిం నుంచి ఉత్తర ఒడిశా వరకు సగటు సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో కొనసాగుతోందని వాతావరణ కేంద్రం తెలిపింది. అంతర్గత కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా మరో ద్రోణి కూడా విస్తరించి ఉందని, నైరుతి బంగాళాఖాతం అనుకుని ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీన పడినట్లు తెలిపింది.

**ఈదురుగాలులు**

ద్రోణి ఏర్పడిన నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఉత్తర, దక్షిణ కోస్తాలో బుధ, గురు, శుక్ర వారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40- 50 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, రాయలసీమ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి ఉంటుందని పేర్కొంది.

**మూడు రోజులు అలర్ట్**

రాయలసీమలో ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలోని కోస్తా తీరం, యానాం, రాయలసీమతో పాటు తెలంగాణలో మెరుపులతో కూడిన ఈదురుగాలులు ఉండవచ్చని అంచనా వేసింది. గాలుల వేగం గంటకు 30-40 కి.మీ. ఉంటుందని వెల్లడించింది.

**భారీ వర్షపాతం, గరిష్ఠ ఉష్ణోగ్రతలు**

ఇదిలా ఉండగా రాష్ట్రంలో గడిచిన 24 గంటల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. మన్యం జిల్లా పెదమేరంగిలో 47.5 మి.మీ., విజయనగరం జిల్లా బాడంగిలో 44.5 మి.మీ., ప్రకాశం చంద్రశేఖరపురంలో 44.2 మి.మీ. వర్షం కురిసింది. అత్యధికంగా నంద్యాల జిల్లా దొర్నిపాడులో 41.6డిగ్రీలు, అన్నమయ్య జిల్లా కంబాలకుంటలో41.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# నూతన శోభను సంతరించుకుంటున్న రహదారులు

ఏలూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లా పెదవేగి మండలం గోపన్నపాలెం నుండి రామసింగవరం వరకు రూ. 3 కోట్లతో నిర్మిస్తున్న రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి ఎంపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని విస్మరించడంతో ప్రజలు నరకం చూశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధ్వానంగా ఉన్న రహదారులు, నూతన శోభ సంతరించుకుంటున్నాయని, ప్రధాన రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రం నుంచి రాబడతా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దిశగా కూటమి పాలన



పోలవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. బుధవారం బుట్టాయగూడెం మండలం, బూసరాజుపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రజలు హాజరై రోడ్లు, మంచినీరు, ఆర్ అండ్ ఆర్, పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, మొడీయం సింగరాజు, పసుమర్తి భీమేశ్వరరావు,గుబ్బ రాంబాబు, పాయం అరుణ్ కుమార్,చోడెం అర్జున్, బడిశా ముత్యాలరావు, చోడెం ప్రసాద్, సుంకర వెంకట్రావు, కసిక రాజు,గంటా సతీష్, మడకం రామకృష్ణ,తెల్లం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): రావులపాలెం క్యాంపు కార్యాలయంల వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఆకుల రామకృష్ణ పాల్గొన్న ఈ ప్రజాదర్బార్ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ప్రజలు వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ వినతులపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి ప్రజాదర్బార్‌లో 292 వినతులు వచ్చాయని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వినతులను ఆయా శాఖ అధికారులకు పంపుతామని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ పేదలను మోసం చేసి ఇచ్చిన ఇళ్ల పట్టాలపై అధికంగా వినతులు, ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. వాటిని త్వరలోనే పరిష్కరించి అర్హులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.

# నున్న రామారావు హఠాన్మరణం ఎంతో దిగ్భ్రాంతి కలిగించింది : మాజీమంత్రి కె.ఎస్ జవహర్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): టీడీపీ సీనియర్ నాయకులు నున్న రామారావు హఠాన్మరణం తనను దిగ్భ్రాంతిని కలిగించిందని మాజీమంత్రి, రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత మంగళవారం నున్న రామారావు అనారోగ్యంతో రాజమహేంద్రవరంలో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న పార్టీ నేతలు... రామారావు మృతదేహంపై పార్టీ జెండా ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసే నాయకుడు రామారావు అని... ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా ఎంతో కృషి చేశాడని అన్నారు. రామారావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన కె.ఎస్ జవహర్... ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. రామారావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని జవహర్ తెలిపారు. రామారావు మృతికి నివాళులర్పించిన వారిలో రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, నియోజకవర్గం పరిశీలకుడు ఆశీష్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు రాయుడు, రాకేష్ రెడ్డి, కేశవ్ తదితరులు ఉన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

## ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు, అధికారులు, నాయకులు, కూటమి కార్యకర్తలు

కనిగిరి, (చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు పూర్వీకుల స్వస్థలం కనిగిరిలో ఆయన 125వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి , ముత్తుముల అశోక్ రెడ్డి, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు కోట హనుమంతరావు, జిల్లా లోని ఆర్యవైశ్యులు భారీగా హాజరయ్యారు.

### దోర్నాలలో...

దోర్నాల: పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి వేడుకలలో భాగంగా నటరాజ్ సెంటర్‌లో పొట్టి శ్రీ రాములు విగ్రహానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్సన్‌బాబు, టీడీపీ కూటమి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.



# కాకాణి కేడర్ కకావికలం

## ఎమ్మెల్యే సోమిరెడ్డి సమక్షంలో టీడీపీలోకి

సర్వేపల్లి, (చైతన్యరథం): జిల్లా అధ్యక్షుడిగా కేడర్‌కు భరోసా కల్పించాల్సిందిపోయి చేసిన పాపాలకు ఊరు వదిలి పారిపోవడంతో ఆయనపై వైసీపీ శ్రేణుల్లో నమ్మకం సొంత మండలం పొదలకూరు నుంచే మొదలైన వైసీపీ నేతల వలసలు వైసీపీని వీడే యోచనలో మరికొందరు కీలక నాయకులు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇనుకుర్తి సర్పంచ్ పెదమల్లు శ్రీనివాసులు రెడ్డి, నాయకులు పెదమల్లు శేషారెడ్డి, మాలపాటి రమణారెడ్డి, మాలపాటి వెంకటేశ్వర్లు రెడ్డి, శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు చిడదల శేషమ్మ, సూరిపాక రమేష్, ఇండ్ల వెంకటమ్మ తదితరులు అక్కెం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.



# సమస్యలను సత్వరం పరిష్కరించాలి

## అధికారులకు పూతలపట్టు ఎమ్మెల్యే మురళి ఆదేశం

పూతలపట్టు, (చైతన్యరథం): బంగారుపాళ్యం మండల కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి బంగారుపాళ్యం మండల ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది. మంగళవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి వచ్చిన పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి కృష్ణమోహన్‌కు మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అధికారులు, మండల నాయకులతో కలిసి గ్రీవెన్స్ డేలో పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా విని వారి వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వీటిలో కొన్నింటికి తక్షణ పరిష్కారం చూపించగా మరి కొన్నింటికి సంబంధిత అధికారులు పంపి వేంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే గ్రీవెన్స్ డే కార్యక్రమం గొప్ప వేదిక అని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును వ్యక్తిగతంగా పరిశీలించి వాటికి తక్షణ పరిష్కారం చూపించడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఏ సమస్య ఐనా ప్రజలు తన దృష్టికి తీసుకొస్తే వేంటనే పరిష్కారం చూపిస్తాన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో ప్రజలు గ్రీవెన్స్ డే కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల టీడీపీ అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి.ధరణీ నాయుడు మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దమ్ముంటే వచ్చి వాస్తవాలు మాట్లాడండి

## వైసీపీ నేతలకు కుప్పం టీడీపీ నేతల సవాలు

కుప్పం, (చైతన్యరథం): న్యాయబద్ధంగా, ప్రజారంజకంగా పాలిస్తున్న కూటమి ప్రభుత్వంపై అవాకలు చెవాకులు మాట్లాడుతున్న వైసీపీ నేతలపై కుప్పం టీడీపీ నేతలు విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి మూటాకి సవాలు చేశారు. దమ్ముంటే జగన్మోహన్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి స్వయంగా వచ్చి పరిశీలించి వాస్తవాలు మాట్లాడాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి ఎస్ మునిరత్నం డిమాండ్ చేశారు.



# సినీనటుడు సప్తగిరికి మాతృవియోగం

## ఇంటికెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే జగన్

తిరుపతి, (చైతన్యరథం): సినీ నటుడు సప్తగిరి ప్రసాద్‌ను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరామర్శించారు. బుధవారం తిరుపతిలోని సప్తగిరి ప్రసాద్ గృహానికి వెళ్లి ఇటీవల మృతి చెందిన సప్తగిరి ప్రసాద్ తల్లి చిట్టెమ్మకు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.



# ప్రజాదర్బార్‌లో సమస్యల పరిష్కారం

## పాల్గొన్న ఎమ్మెల్యే థామస్

గంగాధర్ నెల్లూరు, చైతన్యరథం): పాలసముద్రం మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన (గ్రీవెన్స్ డే) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కారం చేపట్టారు.



# నిరుపేదల ఆరోగ్య పరిరక్షణే ప్రాధాన్యం

## - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): అత్యవసర వైద్య అవసరాలకు పేదరికం అడ్డు రాకూడదన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని వీపీఆర్ నివాసంలో ఆమె కోవూరు నియోజకవర్గ పరిధిలోని 23 మంది అనారోగ్య పీడితులకు 3 లక్షల 31 లక్షల 8 వేల 483 రూపాయల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి అత్యవసర సహాయం అందిస్తూ చంద్రబాబు నాయుడు నిరు పేదలకు ప్రాణభిక్ష పెడుతున్నారన్నారు. అనారోగ్యాల బారిన పడి ఆర్థికంగా చితికి పోయి వున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది కొండంత అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలను ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని చెప్పేందుకు గర్వపడుతున్నానన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అనేవి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం మాత్రమే కాదు ఆపదలో వున్న ప్రజలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం యొక్క నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, రావెల వీరేంద్ర నాయుడు పాల్గొన్నారు.



# కూటమి వైపు జనం చూపు

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): మండలం, ఎర్రఓబనపల్లి గ్రామం నాయకులు దర్శిలోని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద వైసీపీ నాయకులు కైపు బ్రహ్మారెడ్డి 10 కుటుంబాలు దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎర్రఓబనపల్లి గ్రామ టీడీపీ నాయకులు మేడం శ్రీనివాస రెడ్డి, బొగ్గర సుబ్బారావు, మారం వెంకటేశ్వర రెడ్డి, ఆదిరెడ్డి, పేరం నాగిరెడ్డి, షేక్ అశోక్, నాగూర్ వలి, ఆలు సుబ్బారావు, వెంకటరెడ్డి షేక్ ఖాజావలి, షేక్ ఖాసీంబి, కైపు ఈ కార్యక్రమంలో ఎర్రఓబనపల్లి గ్రామ టీడీపీ నాయకులు మేడం శ్రీనివాస రెడ్డి, బొగ్గర సుబ్బారావు, మారం వెంకటేశ్వర రెడ్డి, ఆదిరెడ్డి, పేరం నాగిరెడ్డి, షేక్ అశోక్, నాగూర్ వలి, ఆలు సుబ్బారావు, వెంకటరెడ్డి షేక్ ఖాజావలి, షేక్ ఖాసీంబి, కైపు రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.




# వైసీపీని వీడి టీడీపీలోకి భారీ చేరికలు

### సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే బీవీ, రెండు వేల మందికి పార్టీ తీర్థం

ఎమ్మిగనూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి టీడీపీలోకి వైసీపీ నాయకులు చేరుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో వైసీపీ పార్టీకు చెందిన మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ గట్టు హసీనా, గట్టు ఖాజా, తెలుగు రాముడు, సురేష్ చౌదరి మోనే శ్రీరాములు, మాల రాజేష్, మాజీ కౌన్సిలర్ లచ్చన్న, రవి, నరేష్ కదిరికోట అనిల్ కుమార్, మర మోహన్ వీరితోపాటు వారి అనుచరులు దాదాపు 2000 మంది టీడీపీ తీర్థం తీసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేస్తున్న నియోజకవర్గం అభివృద్ధిని చూసి పార్టీలోని చేరుతున్నామని, నమ్ముకున్న వారిని న్యాయం జరగాలంటే ఒక్క బీవీ కుటుంబంతోనే సాధ్యం అవుతుందని నమ్మకం ఉందన్నారు. వారు చేస్తున్న మంచి పనులకు తాము తోడుగా నిలిచేందుకు పార్టీలోకి చేరామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా గెలిచేందుకు పార్టీలకు వచ్చిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఎమ్మిగనూరు అభివృద్ధిని తన తండ్రి బీవీ మోహన్ రెడ్డి చేసిన దానికంటే మరింత అభివృద్ధి చేసి తీరుతానని స్పష్టం చేశారు.

చేరిన వారు పార్టీ బలోపతానికి కృషిచేసి ప్రతి ఒక్కరు కలిసి మెలిసి పోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజాదర్బార్‌కు పోటెత్తిన అర్జీలు

### స్వీకరించిన ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్

కదిరి, (చైతన్యరథం): నంబులపూలు కుంట మండలం మండల పరిషత్ కార్యాలయం బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అధికారులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

## పాతాళపల్లి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల

కొండాపురం, (చైతన్యరథం): కావలి మాజీ ఎమ్మెల్యే పాతాళపల్లి వెంగళరావు తమ్ముడు పాతాళపల్లి నరసింహారావు ఇటీవల హైదరాబాదులో స్వర్గస్తులయ్యారు. వారి కుటుంబ సభ్యులు స్వగ్రామమైన కొండాపురం మండలం చింతల దేవి గ్రామంలో ఉండగా, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారి నివాసానికి వెళ్లి పాతాళపల్లి నరసింహారావు భార్య లక్ష్మమ్మను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉన్నారు.



**ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.45.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి**

# చర్చకు వస్తావా

### భూమనకు ఎమ్మెల్యే నాని, నరసింహ యాదవ్ సవాల్

తిరుపతి, (చైతన్యరథం): పది రోజులుగా టీటీడీ ఎస్వీ గోశాలలో గోమరణాలపై చేస్తున్న విమర్శలపై వాస్తవాలు వెల్లడించడానికి తాము సాక్ష్యాధారాలతో సిద్ధంగా ఉన్నామని మీరు కూడా చర్చకు సిద్ధమా అని చంద్రగిరి ఎమ్మెల్యే నాని, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నర్సింగ్ యాదవ్ వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా మాజీ టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఇకనైనా మానుకోవాలని అన్నారు. టీటీడీలో పనిచేస్తున్న ఉద్యోగులలో రెండు వేల మంది నిఘానేత్రాలుగా పనిచేస్తున్నారని చెబుతున్నారని అయితే ప్రపంచవ్యాప్తంగా 2000 కోట్ల మంది హిందువులు తమ నిఘా నేత్రాలతో మీరు చేస్తున్న తప్పుడు ప్రచారాలు గమనిస్తున్నారని అన్నారు. టీడీపీ ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వర్గాల అన్ని కులాలకు చెందిన పార్టీ అని అన్నారు. రెండు పర్యాయాలు టీటీడీ బోర్డు చైర్మన్‌గా పనిచేసిన మీ హయాంలో ఎప్పుడెప్పుడు ఏమి సంగతులు జరిగాయో తెలియదా అని ప్రశ్నించారు. 2021 సంవత్సరంలో నవంబర్ 19, 20 తారీకులలో తుపాను వచ్చినప్పుడు గోశాలలో 75 నుంచి 80 గోవులు చనిపోయాయని గుర్తు చేసుకోమన్నారు. హరినాథ్ రెడ్డి పరిపాలన అధికారిగా పనిచేసినప్పుడు ఏ ఒక్క విషయంలోనూ రికార్డు నిర్వహణ చేయలేదని విమర్శించారు. భవిష్యత్తులో కూడా టీటీడీపై భయంకరమైన వాతావరణ సృష్టించేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారేమోనని అనుమానాలు ఉన్నాయి అన్నారు. తిరుమలలో కళ్యాణ కట్ట ఎదురుగా యాత్రికుల వసతి భవనంలో 29 మంది తట్టల వ్యాపారాలుంటే వాటిని 151 మందికి ఇచ్చి 9 కోట్ల రూపాయలు పైచిలుకు కమిషన్ దండుకున్న సంగతి మర్చిపోయారా అని వారు నిలదీశారు. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో సివిల్ వర్కుల పేరుతో 1 600 కోట్ల రూపాయలలో కమిషన్ తీసుకున్న సంగతి మర్చిపోయారా అని వారు ప్రశ్నించారు. గతంలో వైసీపీ పాలనలో టీటీడీలో జరిగిన కుంభకోణాలపై అక్రమాలు, అవినీతిపై సమగ్ర విచారణ జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు




# మరో 25 ఏళ్లు టీడీపీదే అధికారం

**ప్రజాబలం తమదేనన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**హౌసింగ్‌లో అక్రమాలు, భూదోపిడీలపై ఆగ్రహం**
**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పోటెత్తిన ఫిర్యాదులు**
**వికలాంగుల వద్దకే వచ్చి ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే**

అనంతపురం, (చైతన్యరథం): మరో 25 ఏళ్లు తెలుగుదేశం పార్టీ కచ్చితంగా అధికారంలో ఉంటుందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలను చెప్పుకున్నారు. కొందరు వికలాంగులు తమ సమస్యలు చెప్పుకునేందుకు రాగా ఎమ్మెల్యే కార్యాలయం నుంచి కిందకు వచ్చి వారి నుంచి వినతుల స్వీకరించారు. మరోసారి ఇలా ఇబ్బంది పడే అవకాశం లేకుండా సమస్యలు పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎక్కువగా హౌసింగ్, రెవెన్యూ సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తామని చెప్పి పేదల నుంచి డబ్బులు వసూలు చేశారని వారికి ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. మరోవైపు టిడ్కో ఇళ్లు తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మిస్తే వాటికి కూడా 20 నుంచి 50 వేల రూపాయలు వసూలు చేసి ఇళ్లు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. టిడ్కో ఇళ్లు కూడా అసలైన లబ్ధిదారులకు అందుతాయన్నారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారం భూ ఆక్రమణలు చేశారన్నారు. డబుల్ రిజిస్ట్రేషన్లు, కబ్జాలకు పాల్పడ్డారని విమర్శలు చేశారు. వీటన్నింటిపై తమకు ఫిర్యాదులు వచ్చాయని వెంటనే వీటిని కలెక్టర్, ఇతర రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే ప్రజల మన్నన పొందిందన్నారు. గత ఐదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కదిద్దారని ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం పై ఒక నమ్మకం ఏర్పడిందన్నారు. మా పై నమ్మకంతోనే ప్రజలు తమ వద్దకు వస్తున్నారన్నారు. కచ్చితంగా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి తెలుగు భాష సంఘం నాయకుడు పొట్లూరి హరికృష్ణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రాజారావు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్,క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాసు, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేయం బాషా, టిడిపి నాయకులు వేలూరు మారుతి నాయుడు, ఓంకార్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సికిందర్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాత్ర మంచిదే.. మోతాదు మించితేనే ముప్పు

## - డోలోయమానంలో పారాసిటమాల్


ఫైల్ ఫోటో

'డోలో 650'.. కోవిడ్ మహమ్మారి తర్వాత నుంచి ప్రజలందరి నోళ్లలో విపరీతంగా నానుతున్న మందు ఇది. వాస్తవానికి ఇది బ్రాండ్ పేరు. ఇందులో మందు పారాసిటమాల్. కానీ, జ్వరం అనగానే చాలా మంది పారాసిటమాల్‌కు బదులు 'డోలో 650' కావాలని అడుగుతుంటారు. అంతలా పాపులర్ అయ్యిందీ ట్యాబ్లెట్. దీని వినియోగంపై తాజాగా ఓ డాక్టర్ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

పళనియప్పన్ మాణిక్కం అనే వైద్యుడు ఇటీవల తన 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. "భారతీయులు డోలో 650ని క్యాడ్బరీ చాక్లెట్లలా తీసుకుంటున్నారు" అని ఆ డాక్టర్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్ కాస్తా విపరీతంగా వైరల్ అవుతోంది. కేవలం రెండు రోజుల్లోనే 13లక్షల మందికి పైగా దీన్ని చూశారు. తమ ఇళ్లల్లోనూ ఇదే పరిస్థితి అని, షీట్లు షీట్లు ఇంట్లో స్టాక్ పెట్టుకుంటామని అనేక మంది కామెంట్లు చేస్తున్నారు.

బెంగళూరుకు చెందిన మైక్రో ల్యాబ్స్ అనే ఫార్మా కంపెనీ 'డోలో 650'ని ఉత్పత్తి చేస్తోంది. దీంతో పాటు పలు రకాల పారాసిటమాల్ బ్రాండ్లు మన దేశీయ విపణిలో అందుబాటులో ఉన్నాయి. అయితే, వాటన్నింటి కంటే ఈ కంపెనీ మాత్రలకు ఉండే గిరాకీ చాలా ఎక్కువ. కొవిడ్ తర్వాత నుంచి దీని వినియోగం అమాంతం పెరిగింది. ఇక, సాధారణంగా జ్వరానికి పారాసిటమాల్ను వాడుతుంటారు. అయితే పెద్ద వయసులో కీళ్ల నొప్పులు తగ్గటానికీ కొందరు దీన్ని వేసుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పారాసిటమాల్‌ను అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణకోశం, గుండె, కిడ్నీ సమస్యల ముప్పు పెరుగుతుందని పలు అధ్యయనాలు కూడా తేల్చాయి.

# నేనప్పుడు జైల్లో ఉన్నా

## అమ్మకాలు పెంచుకోవడానికి అసంబద్ధ రాతలు - రా మాజీ చీఫ్‌కు ఫరూక్ అబ్దుల్లా కౌంటర్

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా పైకి పోరాడినా లోలోపల కేంద్రానికి మద్దతిచ్చారని మాజీ రా చీఫ్ ఏఎస్ దౌలత్ చేసిన వ్యాఖ్యలను ఫరూక్ అబ్దుల్లా కొట్టిపడేశారు. తనపై చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదన్నారు. కేంద్రం జమ్మూ కశ్మీర్ ప్రత్యేక హోదాను రద్దు చేసినప్పుడు తాను జైల్లో ఉన్నానని స్పష్టం చేశారు.

జమ్మూకు ప్రత్యేక హోదా తీసుకురావడానికి తమ పార్టీ ఎంత కృషి చేస్తోందో ఇక్కడి ప్రజలకు తెలుసని అన్నారు. తనను నిజంగా స్నేహితుడిగా భావిస్తే ఇటువంటి అబద్ధపు ఆరోపణలు చేసేవారు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా 1996లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు ఎవరిని ముఖ్యమంత్రిని చేయాలని ఆయనను తాను అడిగినట్లు పుస్తకంలో రాశారని ఇవన్నీ



అతడి చౌకబారు చర్యలకు నిదర్శనమని పేర్కొన్నారు. తన పుస్తక విక్రయాలను పెంచుకునేందుకే పుస్తకం నిండా ఇటువంటి అసబద్ధమైన ఆరోపణలు చేశారని విమర్శించారు.

'ద చీఫ్ మినిస్టర్ అండ్ ద స్పై' పేరుతో విడుదలైన తన పుస్తకంలో మాజీ రా చీఫ్ ఏఎస్ దౌలత్ ఫరూక్ అబ్దుల్లా గురించి కీలక విషయాలు వెల్లడించారు. "బహిరంగ సభల్లో ఫరూక్ అబ్దుల్లా మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించేవారు. కానీ, లోపల మాత్రం ఆయన కేంద్రానికి మద్దతుగా ఉండేవారు. ఎన్నోసార్లు మోదీ సర్కార్ చర్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ బిల్లుకు మద్దతు తెలపడంలో తప్పేంటి..? దీనిపై మనమెందుకు విశ్వాసం ఉంచకూడదు" అని తనతో అన్నారని పేర్కొన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఈ ఆరోపణలను కొట్టివేసినప్పటికీ.. జమ్మూ కశ్మీర్లోని ప్రతిపక్షాలు దౌలత్ మాటలు నిజమే అయ్యుంటాయని అనుమానం వ్యక్తం చేశాయి. ఫరూక్‌కు ఆయన సన్నిహితుడని.. మాజీ సీఎంకు సంబంధించిన విషయాలన్నీ ఆయనకు తెలుసని అన్నాయి.

# సడలని ముడా వ్యవహారం

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్య దంపతులకు కోర్టు నోటీసులు



మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) భూముల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సిద్ధరామయ్యతో పాటు ఆయన సతీమణికి రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. 'ముడా' కేసును సీబీఐకి అప్పగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ నోటీసులు ఇచ్చింది.

ముడా కేసు దర్యాప్తును లోకాయుక్త పోలీసుల నుంచి సీబీఐకి అప్పగించాలని కోరుతూ గతంలో ఆర్టీఐ కార్యకర్త స్నేహమయి కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. దర్యాప్తులోని నిష్పాక్షికతను ప్రశ్నించడానికి ఎలాంటి ఆధారాలు లేవని మునుపటి తీర్పు సందర్భంగా పేర్కొంటూ పిటిషన్ కొట్టివేసింది. అయితే కేసును కచ్చితంగా సీబీఐకి బదిలీ చేయాలని కోరుతూ మరోసారి పిటిషన్ దాఖలైంది. దీనిపై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం.. సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య బీఎమ్ పార్వతికి నోటీసులు పంపింది. గడువులోగా ఈ విషయంలో తమ వాదనలు వినిపించాలని ఆదేశించింది. కాగా ముడా భూకేటాయింపుల్లో అవకతవకలు జరిగాయంటూ గత ఏడాది సిద్ధరామయ్యపై పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఆయన సతీమణి పార్వతి పేరిట పంపిణీ చేసిన ప్రత్యామ్నాయ స్థలాల విలువ అసలు భూముల విలువ కంటే ఎక్కువగా ఉన్నాయన్నది ప్రధాన ఆరోపణ. సిద్ధరామయ్య కుటుంబసభ్యులు లబ్ధి పొందారని, అందుకు ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణలు వచ్చాయి. సీఎంపై ఆరోపణలు రావడం కన్నడ రాజకీయాలను కుదిపేసింది.

# భారత్‌కు రానున్న జేడీ వాన్స్



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్ దేశాలను సందర్శించనున్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే.

ఇటలీ, భారత్ పర్యటనల్లో భాగంగా ఆయా దేశాల నేతలతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జేడీ వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటుంబం దిల్లీ, జైపూర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆయా చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననుంది. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ భేటీ కానున్నారు. భారత్- అమెరికా వాణిజ్య చర్చల వేళ ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.



# సుప్రీంలో వక్ఫ్‌పై విచారణ వాయిదా

వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్ట రూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైనదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగి ఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటు చేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది.

పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటి నుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు.

మరోపక్క ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది.

# ఇద్దరూ కూర్చుని మాట్లాడుకోండి

## విడాకులపై కశ్మీర్

## సీఎం ఒమర్ దంపతులకు సుప్రీం సూచన

జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తన భార్య పాయల్ అబ్దుల్లాతో విడాకులు ఇప్పించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయస్థానం దంపతులిద్దరూ కూర్చొని మాట్లాడుకోవాలని సూచించింది. తమ మధ్య ఉన్న వివాదాలను పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలని ఆదేశించింది.

"ఈ కేసులో కౌన్సిలింగ్ ప్రక్రియ విఫలమైంది. దంపతులకు మరో అవకాశం ఇవ్వాలని భావిస్తున్నాం. ఇద్దరు కూర్చొని తమ మధ్య వివాదానికి కారణమైన అంశాలపై శాంతియుతంగా చర్చించుకోవాలి. మూడు వారాల్లోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలి" అని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను మే 7కు వాయిదా వేసింది.

ఒమర్ అబ్దుల్లా, ఆయన భార్య గత కొన్నేళ్లుగా విడివిడిగా జీవిస్తున్నారు. ఆమెతో తనకు విడాకులు ఇప్పించాలని కోరుతూ 2016లో ఫ్యామిలీ కోర్టును ఒమర్ ఆశ్రయించారు. కానీ, న్యాయస్థానం దానిని తిరస్కరించింది. దీన్ని సవాల్ చేస్తూ 2023లో ఆయన ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్కడ కూడా ఒమర్‌కు నిరాశే మిగిలింది. దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. దీంతో గత ఏడాది సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం దంపతులకు ఈ సూచనలు చేసింది.

# నో కెనడా.. నో అమెరికా!

## విదేశాలకు తగ్గుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య



ఐదేళ్లలో తొలిసారిగా విదేశాలకువెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్యలో తగ్గుముఖం కనిపించింది. ప్రధానంగా వెళ్లే కెనడా, అమెరికా, యూకేల్లో వీసా తిరస్కరణలు కూడా కారణం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. 2024లో ఈ మూడు దేశాలనుంచి భారతీయ విద్యార్థులకు లభించే స్టూడెంట్ వీసాల్లో 25శాతం తగ్గుముఖం పట్టాయి.

**ఏ దేశానికి ఎంత..?**

కెనడాకు వెళ్లేవారి సంఖ్యలో 32శాతం తగ్గింది. ఇది 2.78లక్షల నుంచి 1.89 లక్షలకు చేరుకొంది. ఈ విషయాన్ని ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజన్ షిప్ కెనడా సంస్థ వెల్లడించింది. ఇక, అమెరికాకు వెళ్లే వారి సంఖ్య 34శాతం పడిపోయింది. దీంతో 2024లో అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఎఫ్1 వీసాల్లో 1,31,000 నుంచి 86,000కు తగ్గుదల నమోదైంది. యూకేకు వెళ్లే వారి సంఖ్యలో 26శాతం తగ్గుదల కనిపించింది. అంతకుముందు ఏడాది 1,20,000 విద్యార్థి వీసాలు ఉండగా.. తాజాగా యూకే హెూమ్ ఆఫీస్ లెక్కల ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో 88,792కు తగ్గాయి.

**కారణాలేంటీ..?**

ముఖ్యంగా కెనడా, యూకే దేశాలు విద్యార్థి వీసాలపై పరిమితులు విధించడం ఈ పరిస్థితికి కారణంగా కనిపిస్తోంది. కెనడా భారత్ మధ్య ఉద్రిక్తతలు నెలకొనడం కూడా ఈ పరిస్థితి తోడైంది. ముఖ్యంగా ఆ దేశంలో భారతీయ విద్యార్థులపై పలు ఆంక్షలు విధించింది. స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్ ప్రోగ్రాము వేగవంతం చేసింది. దీంతోపాటు తమ దేశంలో తాత్కాలికంగా నివశించే విదేశీయుల సంఖ్యను 2026నాటికి 5 శాతానికి తగ్గించాలన్న నిర్ణయం ప్రభావం కూడా ఉంది. విదేశీ విద్యార్థుల సంఖ్య భారీగా ఉండటంతో గృహ, ఆరోగ్య, ఇతర ప్రజాసేవలకు భారంగా మారుతోందన్న సాకును కెనడా చెబుతోంది. భారతీయ విద్యార్థులకు కేటాయించే స్టడీ పర్మిట్లను 32శాతం తగ్గించింది. అదే సమయంలో చైనీయులకు కేవలం 3శాతం కుదించింది.

ఇక యూకే కూడా విదేశీ విద్యార్థులు వారిపై ఆధారపడిన వారిని తీసుకురాకుండా నిబంధనలు విధించింది. ఈ కారణంతో ఆ దేశానికి వీసాకు దరఖాస్తు చేసేవారి సంఖ్య తగ్గింది. వాస్తవానికి కొవిడ్ తర్వాత 2023 నుంచే భారతీయులకు విద్యార్థి వీసాలు ఇవ్వడం తగ్గించింది. ఆ ఏడాది 13శాతం తగ్గుదల కనిపించింది. ఇక 2024లో అది 26శాతానికి పరిమితమైంది.

గత పదేళ్లలో ఈ మూడు దేశాల్లో భారతీయ విద్యార్థులు సంఖ్య అత్యంత వేగంగా పెరిగింది. ఒక దశలో చైనా విద్యార్థులను వీరు దాటేశారు. 2015నుంచి 23 మధ్య కెనడా వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య 31,920నుంచి 2,78,160కు చేరుకొంది. ఇదే కాలంలో యూకేకు వెళ్లేవారి సంఖ్య 10,418 నుంచి 1,19,738 చేరుకొంది. అగ్రరాజ్యానికి 2015లో 74,831మంది ఎఫ్1 వీసాపై వెళ్లగా.. 2023లో అది 1,30,730గా ఉంది.

# సోవియట్ సైనికులపై గ్రహాంతరవాసుల దాడి

**అమెరికా సీఐఏ ఫైల్ వైరల్**



సోవియట్ సైనికులపై ఉక్రెయిన్‌లో గ్రహాంతరవాసులు దాడి చేశారట..! ఈ విషయాన్ని అమెరికా నిఘా సంస్థ సీఐఏ బహిర్గతం చేసిన ఫైల్స్‌లో ప్రస్తావించారు. ప్రస్తుతం ఈ విషయం వైరల్‌గా మారింది. ఈ పత్రాలను వాస్తవానికి 2000 సంవత్సరంలోనే డీ క్లాసిఫైడ్ చేశారు. దీనిని కెనడా వార పత్రిక వీక్లీ న్యూస్, ఉక్రెయిన్ పేపర్ హెూలోస్ ఉక్రెయినీ రిపోర్ట్ చేశాయి. నాటినుంచి ఈ కథనం గుర్తుతెలియని ఎగిరే వస్తువులను (యూఎఫ్వో) వెతికే వారి మధ్య ఓ పాపులర్ విషయంగా మిగిలిపోయింది. 'జోరోగన్ ఎక్స్‌పీరియన్స్' పాడ్ కాస్ట్‌లో కూడా దీనిని ప్రస్తావించారు. సోవియట్‌కు చెందిన ఓ ప్లాటూన్ దళం సాసర్ ఆకారంలో ఎగురుతున్న వస్తువుపై కాల్పులు జరిపింది. దీంతో అందులోని గ్రహాంతరవాసులు ఎదురుదాడి చేసినట్టు సీఐఏ పేపర్లో పేర్కొంది. ఈ దాడిలో 23మంది సైనికులు అక్కడినుంచి పారిపోవడానికి ముందే బిగుసుకుపోయారట. కొందరి రక్తం గడ్డ కట్టుకుపోయినట్లు కూడా గుర్తించినట్లు ఆ పత్రాల్లో ఉంది. 1991లో సోవియట్ కుప్పకూలిన తర్వాత దీనికి సంబంధించిన 250 పేజీల కేజీబీ రిపోర్టును సీఐఏ సంపాదించింది. దీనికి సంబంధించిన ప్రత్యక్ష సాక్షులు వాంగ్మూలాలు, చిత్రాలు అందులో ఉన్నట్లు 'న్యూయార్క్ పోస్ట్ పత్రిక కథనం ప్రచురించింది. సీఐఏ వద్ద ఉన్న భారీ కలెక్షన్ ఫ్రీడమ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఎలక్ట్రానిక్ రీడింగ్ రూంలో అందుబాటులో ఉన్నట్లు ఆ పత్రిక పేర్కొంది. "సోవియట్ సైనిక బృందం ఉక్రెయిన్‌లో శిక్షణ కార్యక్రమంలో ఉండగా.. చాలా తక్కువ ఎత్తులో ఎగురుతున్న సాసర్‌వంటి భారీ వాహనాన్ని చూసింది. ఆ సమయంలో ఓ సైనికుడు క్షిపణిని ప్రయోగించగా.. అది దానిని తాకడంతో క్రాష్ ల్యాండ్ అయింది. అందులోనుంచి పొట్టిగా ఉన్న ఆకారాలు బయటకు దిగాయి. వాటికి పెద్ద కళ్లు, పొడవైన చేతులు ఉన్నాయి" అని ఆ రిపోర్టు పేర్కొంది. వారు తీవ్రమైన కాంతి, వెలుగుతో ఉన్న పరికరంతో ఎదురుదాడి చేసినట్లు ఆ నివేదిక తెలిపింది.

ఇక అక్కడ దొరికిన శకలాలను కేజీబీ ఏజెంట్లు ఓ రహస్య ప్రదేశానికి తరలించారు. వారికి గుర్తుతెలియని వెలుగు ఒకటి అక్కడి సైనికులను బిగుసుకుపోయేలా చేసినట్టు గుర్తించారు. గ్రహాంతర వాసులవద్ద మనం ఊహించిన దానికన్నా అత్యాధునిక ఆయుధాలు ఉన్నట్లు సీఐఏ తేల్చినట్లు ఆ పత్రాల్లో ఉంది. ఈ ఘటన 1989నుంచి 1990 మధ్యలో చోటుచేసుకొన్నట్టు కెనడాకు చెందిన వరల్డ్ న్యూస్ 1993లో వెల్లడించింది. పూర్తిగా ఊహాజనిత కథలాంటి ఈ రిపోర్టు సీఐఏ ఫైల్స్లో ఉండటం గమనార్హం. మరోవైపు అదే సంస్థకు చెందిన మాజీ ఏజెంట్ మైక్ బేకర్ మాత్రం ఈ కథనంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఒకవేళ గ్రహాంతరవాసుల ఘటన జరిగినా.. ప్రచురితమైన నివేదిక మాత్రం ఫస్ట్ హ్యాండ్ సమాచారం నుంచి వచ్చింది కాదని.. ఐదారు చేతులు మారిన సమాచారాన్ని ప్రచురించినట్లుగా ఉందని ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డారు.

# చైనాను ఏకాకి చేసే వ్యూహం

**టారిఫ్‌పై చర్చలకు వచ్చే దేశాలే అమెరికా ఆయుధం**

ప్రపంచంలోని కొన్ని కీలకమైన దేశాలతో చైనాకున్న వ్యాపార సంబంధాలను తగ్గించడమే లక్ష్యంగా అమెరికా వ్యూహ రచన చేస్తోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీ టారిఫ్‌లను విధించి కూడా.. చైనా మినహా వాణిజ్య చర్చల కోసం వాటిని 90 రోజులపాటు నిలిపేసింది. ఆయా దేశాలతో టారిఫ్‌లపై చర్చలను చైనాపై ఆయుధంగా ప్రయోగించాలని నిర్ణయించింది. చర్చలకు వచ్చే కీలక దేశాలు బీజింగ్ సంబంధాలను తగ్గించుకొనేలా ఒప్పందాలు చేసుకోవచ్చని వాల్ స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. దాదాపు 70 దేశాలతో ప్రస్తుతం చర్చలు జరుపుతోంది. వీటిని వాడుకొని.. ఆయా దేశాలు తమ ప్రాంతాల నుంచి చైనాకు ఎటువంటి సరకు రవాణాకు అనుమతులు ఇవ్వకుండా చేయాలని అమెరికా కోరనుంది. అదే సమయంలో అమెరికా టారిఫ్‌లను ఎగ్గొట్టేందుకు ఆయా దేశాల్లో చైనా కంపెనీల ఏర్పాటును కూడా తిరస్కరించాలని కోరనుంది.

తాము విధించిన వాణిజ్య అడ్డంకులు, పన్నులు తప్పించుకోవడానికి తమ భాగస్వాములు చైనాను ఒంటరి చేసేలా.. హామీలు పొందేందుకు అమెరికా ప్రతినిధులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. జిన్ పింగ్- ట్రంప్ చర్చలకు వచ్చేనాటికి బీజింగ్ చేతిలో పెద్దగా అవకాశాలు లేకుండా చేయడమే అమెరికా వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్లాన్‌పై కొన్ని కీలక దేశాలతో అమెరికా అధికారులు చర్చించినట్లు వాల్ట్ కథనంలో పేర్కొంది.

ఇటీవల పనామా దేశం చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించకపోవడంపై కొందరు రిపోర్టర్లు ట్రంప్ను ప్రశ్నించారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. దేశాలు చైనా, అమెరికాలో ఎవరో ఒకరిని ఎంపిక చేసుకోవాల్సిన పరిస్థితి కల్పిస్తామన్నట్లు సంకేతాలిచ్చారు. 'ఇప్పుడు బంతి చైనా కోర్టులోనే ఉంది. చైనానే మాతో వాణిజ్యఒప్పందం చేసుకోవాలి. మాకు ఆ అవసరం లేదు. బీజింగ్‌కు, ఇతర దేశాలకు మధ్య తేడా లేదు. కాకపోతే ఆ దేశంపై సుంకాలు ఎక్కువగా ఉన్నాయి అంతే' అని ఇప్పటికే శ్వేతసౌధం ప్రతినిధి కరోలిన్ లీవిట్ హెచ్చరికలు జారీ చేశారు.

**అమెరికాతో చర్చలకు చైనా ప్రతినిధి నియామకం**

అమెరికాతో వాణిజ్య చర్చలకు ప్రతినిధిగా చైనా తరపున ఆ దేశ మాజీ వాణిజ్య శాఖ సహాయ మంత్రి లీ ఛెంగ్ గాంగ్ను నియమించారు. ఇప్పటికే ఈ స్థానంలో ఉన్న వాంగ్ షౌవెన్ స్థానాన్ని భర్తీ చేయనున్నారు. ట్రంప్ తొలిసారి పదవీకాలం సమయంలో లీ చైనా మంత్రివర్గంలో పనిచేశారు.

# ఇజ్రాయెల్ మిస్ ఫైర్

***సొంత ప్రజలపై పడిన బాంబు***

హమాస్‌ను తుదముట్టించే లక్ష్యంతో ఏడాదిన్నరకాలంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. గాజాపై వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఈనేపథ్యంలో తాజాగా ఒక అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన ఫైటర్ జెట్ జారవిడిచిన బాంబు సొంత ప్రజలు నివసిస్తోన్న ప్రాంతంలో పడింది. గాజా సరిహద్దులో ఇజ్రాయెల్ ప్రజలు నివసించే నిర్ యిట్జాక్ ప్రాంతంలో ఐడీఎఫ్ యుద్ధవిమానం బాంబు జారవిడించింది. "గాజా మిషన్ నిమిత్తం వెళ్తోన్న విమానం నుంచి బాంబు జారిపడిపోయింది. సాంకేతిక తప్పిదం కారణంగా అలా జరిగింది" అని ఐడీఎఫ్ ఒక ప్రకటనలో అంగీకరించింది. ఇజ్రాయెల్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాల ప్రకారం.. యిట్జాక్ ప్రాంతంలో 550 మంది ప్రజలు నివసిస్తున్నారు. అయితే వీరికి ఎలాంటి గాయాలు కాలేదని తెలుస్తోంది. గాజాలో నెతన్యాహు పర్యటించిన తరుణంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. కాగా.. ఆ పర్యటనవేళ నెతన్యాహు తన సైన్యాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. "హమాస్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతూనే ఉంది. బందీలను అందరినీ విడుదల చేయాలని మేం ఒత్తిడి చేస్తున్నాం. మా యుద్ధ లక్ష్యాలన్నీ సాధించుకోవాలని పోరాడుతున్నాం" అని వ్యాఖ్యానించారు.

# ఇరాన్‌ను రౌండేస్తున్న అమెరికా

**మోహరించిన మరో ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్**

ఓవైపు ఇరాన్‌తో అణుచర్చలు మొదలు పెట్టిన అమెరికా.. మరోవైపు మెల్లగా టెహ్రాన్‌పై ఒత్తిడి పెంచే వ్యూహం అనుసరిస్తోంది. ఈక్రమంలో తన అత్యాధునిక ఆయుధాలను ఆ దేశం చుట్టూ మోహరిస్తోంది. వాస్తవానికి ఈ చర్చలు మొదలుకావడానికి ముందే అమెరికా తన రెండో ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ యూఎస్ఎస్ కార్ల్ విన్సన్ను ఈ ప్రాంతం వైపు నడిపించడం మొదలుపెట్టింది. దీంతోపాటు క్యారియర్ స్ట్రైక్ గ్రూపులోని పటాలం మొత్తం అరేబియా సముద్రం దిశగా ప్రయాణం మొదలుపెట్టాయి. ఇక అప్పటికే ఈ ప్రాంతంలో ఉన్న ఎయిక్రాఫ్ట్ క్యారియర్ యూఎస్ఎస్ హారీ ఎస్ ట్రూమన్ కూడా ఇలాంటి దాడులు హూతీలపై చేపడుతున్న విషయం తెలిసిందే. మరోవైపు అణుచర్చలు విఫలమైతే ఇరాన్ న్యూక్లియర్ స్థావరాలపై కచ్చితత్వంతో దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేరుగా హెచ్చరిస్తున్నారు. దీనికి ఇరాన్ కూడా దీటుగా స్పందిస్తూ.. ప్రస్తుతం ఉన్న యూరేనియం నిల్వలతో తాము తేలిగ్గా అణుబాంబును తయారు చేయగలమని చెబుతోంది.

**చర్చలు జరుపుతూనే..**

ఇరాన్-అమెరికాల మధ్య తొలివిడత చర్చలు ఒమన్‌లో జరిగాయి. అమెరికా ప్రతినిధిగా స్టీవ్ విట్కాఫ్ పాల్గొన్నారు. ఈ చర్చలు నిర్మాణాత్మకంగా జరిగి ఫలవంతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ కూడా చర్చలు సాఫీగా జరుగుతున్నట్లు ధ్రువీకరించడం విశేషం. ఈ పరిణామాలపై సంప్రదింపులు, సలహాల కోసం ఇరాన్ బృందం ఒకటి ఇప్పటికే రష్యాకు కూడా వెళ్లింది. ఇక ఇరుదేశాల తొలి సమావేశం తర్వాత ట్రంప్ స్పందిస్తూ ర్యాడికలైజేషన్ అయిన దేశాల వద్ద అణుబాంబులు ఉండకుండా చేయడమే దీని ఉద్దేశమన్నారు. ఇక ఇరాన్‌పై సైనిక చర్య ఆప్షన్ను ఆయన కొట్టిపారేయలేదు.

**ఇరాన్ చుట్టూ బాంబర్లు .. స్టెల్త్ ఫైటర్లు..!**

ఇక అమెరికా రెండో విమాన వాహక నౌక కార్ల్ విన్సన్ ఒమన్‌లోని సొకొత్రా ద్వీపం సమీపం నుంచి పనిచేయనుంది. ఈ నౌకతోపాటు.. ఈ గ్రూపులో యూఎస్ఎస్ ప్రిన్స్టన్, యూఎస్ఎస్ స్టైట్, యూఎస్ఎస్ విలియమ్ పి లార్సెన్స్ ఉన్నాయి. కార్ల్ విన్సన్ నౌకపై ఎఫ్-35, ఎఫ్18 విమానాలు ఉన్నాయి. వీటికితోడు అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్ కూడా దాడులకు సన్నాహాలు చేస్తోంది. దీని స్థావరం బహ్రేన్లోని మనమాలో ఉంది. ఇది ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ పర్షియాలో కార్యకలాపాలకు బాధ్యత వహిస్తుంది. అమెరికా కీలక స్థావరమైన డియాగో గార్సియాలో అమెరికా బీ-2 స్టెల్త్ బాంబర్లను మోహరించింది. ప్రపంచంలోనే వీటిని తలదన్నే బాంబర్లు లేవనే చెప్పాలి. ఇది ఇరాన్లో అండర్ గ్రౌండ్ స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకోగలదు. అమెరికా వద్ద ఇలాంటివి మొత్తం 20 ఉంటే. వీటిల్లో ఆరును ఇరాన్ సమీపంలోకి తరలించాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

## నాలుగేళ్ల తర్వాత సూపర్ ఓవర్..

# ఢిల్లీ సూపర్ విక్టరీ



ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 188 పరుగులు చేయగా, రాజస్థాన్ కూడా 188 పరుగులు మాత్రమే చేయగలిగింది. సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ 11 పరుగులు చేసింది, ఢిల్లీ నాలుగు బంతుల్లోనే లక్ష్యాన్ని సాధించి ఐపీఎల్‌లో ఐదో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ విజయంతో ఢిల్లీ జట్టు అగ్రస్థానానికి చేరుకుంది. అయితే సూపర్ ఓవర్ ద్వారా మ్యాచ్ విజేతను నిర్ణయించడం అనేది నాలుగేళ్ల అనంతరం ఇదే తొలిసారి. ఈ సూపర్ ఓవర్లో ఢిల్లీ క్యాపిటల్స్ ను విజేతంగా నిలపడంలో ఢిల్లీ బౌలర్ మిచెల్ స్టార్క్ కీలక పాత్ర పోషించాడు. రాజస్థాన్ ఇన్నింగ్స్ చివరి ఓవర్ తో పాటు సూపర్ ఓవర్లోనూ అద్భుతంగా బౌలింగ్ చేసి ఢిల్లీకి సూపర్ విక్టరీని అందించాడు. సూపర్ ఓవర్ లో తడబడిన రాజస్థాన్ రాయల్స్ జట్టు పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.

ఐపీఎల్ 2025లో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంగా వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్ , రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన రాజస్థాన్ జట్టు బౌలింగ్ ఎంచుకుని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఢిల్లీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. రాజస్థాన్ రాయల్స్ కు 189 పరుగుల లక్ష్యాన్ని ముందు ఉంచింది. ఓపెనర్ అభిషేక్ పోరెల్ 37 బంతుల్లో 49 పరుగులు చేసి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఢిల్లీ జట్టు తరపున అభిషేక్ పోరెల్ తో పాటు కేఎల్ రాహుల్ (38), అక్షర్ పటేల్(34), ట్రిస్టన్ స్టబ్స్(34), అశుతోష్ శర్మ(15) రాణించారు. ఇదిలా ఉండగా మొదట్లో దూకుడుగా ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ అనంతరం వికెట్లు పడిపోవడంతో నెమ్మదిగా ఆడింది. గత మ్యాచ్ లో అద్భుతంగా ఆడిన కరుణ్ నాయర్.. ఈ మ్యాచ్ లో ఒక్క పరుగు చేయకుండానే రనౌట్ గా వెనుదిరిగాడు. కానీ చివరి 5 ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 77 పరుగులు చేసింది. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 2 వికెట్లు పడగొట్టగా.. మహీశ్ తీక్షణ, వనిందు హసరంగా తలో వికెట్ తీశారు.

189 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్లు సంజూ శాంసన్(31 రిటైర్డ్ హర్ట్), యశస్వి జైస్వాల్(51) మంచి ఆరంభాన్ని అందించారు. గాయం కారణంగా సంజు శాంసన్ పెవిలియన్ చేరడంతో క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్(8) అంతగా రాణించలేకపోయాడు. అనంతరం వచ్చిన నితీష్ రాణా(51) హాఫ్ సెంచరీతో అద్భుతంగా రాణించాడు. నితీష్ రాణా తర్వాత ధ్రువ్ జురెల్(26) చివరి వరకు క్రీజులో నిలిచి రాజస్థాన్ ను గెలిపించేందుకు ప్రయత్నించాడు. కానీ చివరి ఓవర్లో 9 పరుగులు అవసరమైన సమయంలో మిచెల్ స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేసి కేవలం 8 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఈ క్రమంలో మ్యాచ్ టైగా ముగిసింది. దీంతో సూపర్ ఓవర్ అనివార్యమైంది.

సూపర్ ఓవర్లో ఢిల్లీ తరపున మిచెల్ స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. నాలుగు బంతులు మాత్రమే ఆడిన రాజస్థాన్ రాయల్స్ 11 పరుగులు చేసి 2 వికెట్లు కోల్పోయింది. సూపర్ ఓవర్‌లో 2 వికెట్లు కోల్పోతే తర్వాత ఆడే అవకాశం ఉండదు. 12 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ కేవలం 4 బంతుల్లోనే విజయాన్ని సాధించింది. ఢిల్లీ బ్యాటర్లు(7), స్టబ్స్(6) సూపర్ ఓవర్లో రాణించారు.

## క్రికెట్‌లో సంచలనం..

# 26 బంతుల్లో సెంచరీ

ఐపీఎల్ 2025 టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌లలో చాలా మంది బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. ప్రియాన్ష్ ఆర్య, అభిషేక్ శర్మ వంటి యువ ఆటగాళ్లు తమ విధ్వంసకర బ్యాటింగ్‌తో అద్భుతాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఐపీఎల్ మధ్యలో 23 ఏళ్ల జైన్ నఖ్వీ 26 బంతుల్లో సెంచరీ సాధించి సంచలనం సృష్టించాడు. జైన్ నఖ్వీని క్రికెట్‌లో కొత్త సంచలనంగా చూస్తున్నారు. విశేషమేమిటంటే జైన్ నఖ్వీ చివరి ఓవర్లో 6 బంతుల్లో వరుసగా 6 సిక్సర్లు కొట్టి చరిత్ర పుటల్లో తన పేరును నమోదు చేసుకున్నాడు.



### జైన్ నఖ్వీ విస్ఫోటనం

యూరోపియన్ టీ20 మ్యాచ్ లో జైన్ నఖ్వీ ఎంతో మంది బ్యాటర్లు కూడా కలలు కనే దానిని సాధించాడు. యూరోపియన్ టీ20లో టీమ్ సివిడేట్, మార్ఖోర్ మిలానో జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో జైన్ నఖ్వీ అద్భుతంగా రాణించాడు. మార్ఖోర్ మిలానో తరపున ఆడిన జైన్ నఖ్వీ దాదాపు అద్భుతమే చేశాడు. చివరి ఓవర్లో జైన్ నఖ్వీ వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాదాడు. 26 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి చరిత్ర సృష్టించాడు. తన సెంచరీ పూర్తి చేసిన తర్వాత కూడా జైన్ నఖ్వీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. జైన్ నఖ్వీ 37 బంతుల్లో 160 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. జైన్ నఖ్వీ తన ఇన్నింగ్స్ లో 24 సిక్సర్లు, 2 ఫోర్లు కొట్టాడు. జైన్ నఖ్వీ 432.43 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేశాడు.

### మ్యాచ్ గెలిచిన మార్ఖోర్ మిలానో

మొదట బ్యాటింగ్ చేసిన మార్ఖోర్ మిలానో జైన్ నఖ్వీ సెంచరీతో 2 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. జైన్ కాకుండా, అటా ఉల్లా 2 పరుగులు చేయగా, వాసల్ హుస్సేన్ 25 పరుగులు చేశాడు. 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సివిడేట్ జట్టు 9 ఓవర్లలో 106 పరుగులకు ఆలౌటైంది. సివిడేట్ తరపున షాబాజ్ మసూద్ అత్యధికంగా 34 పరుగులు చేశాడు.

### జైన్ నఖ్వీ కెరీర్ ఇలా

జైన్ నఖ్వీ ఇటలీ జట్టు తరపున ఆడుతున్నాడు. జైన్ నఖ్వీ ఇప్పటివరకు 4 టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ల్లో ఇటలీకి ప్రాతినిధ్యం వహించాడు. ఈ కాలంలో జైన్ నఖ్వీ 7 పరుగులు మాత్రమే చేశాడు.

## ఈ ఐపీఎల్ 2025 సీజన్‌లో

# చెత్త స్ట్రైక్ రేట్ ఉన్న టాప్-5 బ్యాటర్లు వీరే..

ఐపీఎల్ 2025: టీ20 అంటే సిక్సర్లు, ఫోర్లతో కూడిన ఆట. ఒక బ్యాటర్ ఎన్ని ఎక్కువ సిక్సర్లు, ఫోర్లు కొడితే అంత గొప్ప టీ20 ఆటగాడిగా పరిగణించబడతాడు. ఐపీఎల్ వేలంలో ఫ్రాంచైజీలు ఇలాంటి బ్యాటర్లను వేలంలో కొనుగోలు చేస్తాయి. నెమ్మదిగా ఆడే దాదాపు అందరు బ్యాటర్లు అమ్ముడుపోలేదు. అయితే ఐపీఎల్ 2025లో లాంగ్ సిక్సర్లు కొట్టినా కానీ ఇబ్బంది పడుతున్న అలాంటి ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. ఈ ఐపీఎల్ సీజన్ లో 50 కంటే ఎక్కువ పరుగులు చేసి చెత్త స్ట్రైక్ రేట్ కలిగి ఉన్న ఐదుగురు బ్యాటర్ల గురించి తెలుసుకుందాం.



రాహుల్ త్రిపాఠి–96.49 స్ట్రైక్ రేట్

ఐపీఎల్ 2025లో 50 కంటే ఎక్కువ పరుగులు చేసి బ్యాటర్లలో రాహుల్ త్రిపాఠి అత్యంత చెత్త స్ట్రైక్ రేట్ కలిగి ఉన్నాడు. రాహుల్ త్రిపాఠి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున ఆడుతున్నాడు. ఈ సీజన్‌లో రాహుల్ త్రిపాఠి 100 కంటే తక్కువ స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. 5 మ్యాచ్‌ల్లో రాహుల్ త్రిపాఠి 96.49 స్ట్రైక్ రేట్‌తో 55 పరుగులు చేశాడు.

రిషబ్ పంత్ –104.04

ఐపీఎల్ వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ ను రూ. 27 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడు కూడా రిషబ్ పంత్ కావడం గమనార్హం. కానీ ఈ సీజన్ లో రిషబ్ పంత్ బ్యాట్‌తో అంతగా రాణించలేదు. 7 మ్యాచ్‌లలో 6 ఇన్నింగ్స్‌లలో రిషబ్ పంత్ 104.04 స్ట్రైక్ రేట్ తో 103 పరుగులు చేశాడు.

విల్ జాక్స్–110

గత సీజన్‌లో ఆర్సీబీ తరపున విల్ జాక్స్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. కానీ ఈ సీజన్ లో విల్ జాక్స్ బ్యాట్ తో అంతగా రాణించలేకపోయాడు. విల్ జాక్స్ 5 మ్యాచ్‌ల్లో 13.75 సగటుతో 55 పరుగులు చేశాడు. విల్ జాక్స్ 110 స్ట్రైక్ రేట్‌తో ఈ పరుగులు చేశాడు. టీ20 అతని స్ట్రైక్ రేట్ 155 కావడం గమనార్హం.

రవీంద్ర జడేజా –115

చెన్నై సూపర్ కింగ్స్ తరపున రవీంద్ర జడేజా ఫినిషర్ పాత్ర పోషిస్తున్నాడు. కానీ ఈ సీజన్‌లో రవీంద్ర జడేజా ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. రవీంద్ర జడేజా 7 మ్యాచ్‌లలో 92 పరుగులు మాత్రమే చేశాడు. ఇప్పటివరకు రవీంద్ర జడేజా బ్యాట్ నుంచి 5 ఫోర్లు, 3 సిక్సర్లు మాత్రమే వచ్చాయి.

నితీష్ కుమార్ రెడ్డి –119.14

నితీష్ కుమార్ రెడ్డి సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నాడు. ఈ సీజన్ లో నితీష్ కుమార్ రెడ్డి అంత ప్రత్యేకంగా రాణించలేకపోయాడు. 119.14 స్ట్రైక్ రేట్ తో 50 కి పైగా పరుగులు మాత్రమే చేయగలిగాడు.

చైతన్య రథం
సినిమా
గురువారం 17 ఏప్రిల్ 2025




# తమిళనాట అజిత్ విధ్వంసం

కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్ నుంచి లేటెస్ట్‌గా వచ్చిన సాలిడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామా "గుడ్ బ్యాడ్ అగ్లీ". అజిత్ ఫ్యాన్ దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన చిత్రం అజిత్ కెరీర్‌లో రికార్డు ఓపెనింగ్స్ సాధించింది. ఒక్క తమిళనాడులోనే కాకుండా ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా అజిత్ కెరీర్‌లో హైయెస్ట్ దగ్గరకి కేవలం 5 రోజుల్లోనే రీచ్ అయ్యిపోయింది. ఇక తమిళ నేలపై అయితే మినిమమ్ రోజుకి 20 కోట్ల గ్రాస్ యావరేజ్‌తో కొనసాగడం అజిత్ స్టార్డంని చూపిస్తుంది అని చెప్పాలి. ఇలా కేవలం ఈ 5 రోజుల్లోనే తమిళనాడులో గుడ్ బ్యాడ్ అగ్లీ ఏకంగా 100 కోట్ల మార్క్‌ని టచ్ చేసినట్టుగా పీఆర్ లెక్కలు చెబుతున్నాయి. దీనితో తమిళ నేలపై అజిత్ విధ్వంసం గట్టిగానే ఉందేలా ఉందని చెప్పాలి. అలాగే లాంగ్ రన్ ఎక్కడ ఆగుతుందో కూడా చూడాలి మరి. ఇక ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ తెరకెక్కించగా జీవి ప్రకాష్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.

## బ్లో అప్



## వేరేలెవెల్ యాక్షన్ సీక్వెన్స్‌లట

నందమూరి బాలకృష్ణ హీరోగా బ్లాక్‌బస్టర్ హిట్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న చిత్రం "అఖండ 2". అయితే చిత్రం మొదటి భాగానికి సీక్వెల్‌గా వస్తుండగా పాన్ ఇండియా లెవెల్లో దీనిపై సాలిడ్ బజ్ నెలకొంది. ఈ చిత్రం కోసం బోయపాటి శ్రీను మరింత కేర్ని స్క్రిప్ట్ నుంచి చాలా అంశాల్లో తీసుకుంటున్నారు.



ఇక బోయపాటి సినిమాల్లో యాక్షన్ ఎపిసోడ్స్‌కి ఒక సెపరేట్ ట్రాక్ రికార్డు ఉంటుంది. ప్రతీ సినిమాకీ కొత్త కొత్త యాక్షన్ ఎపిసోడ్స్‌ని తాను డిజైన్ చేయించు కుంటారు. ఇలా అఖండ 2 యాక్షన్ సీక్వెన్స్‌లపై కూడా క్రేజీ టాక్ వినిపిస్తుంది. దీనితో ఈ మొత్తం సినిమాకి నలుగురు స్టంట్ డైరెక్టర్లు వర్క్ చేస్తున్నారట. రామ్ లక్ష్మణ్ సోదరులు అలాగే పీటర్ హెయిన్ సహా మరో ప్రముఖ స్టంట్ మాస్టర్ రవివర్మలు అఖండ 2లో యాక్షన్‌లు తెరకెక్కిస్తున్నారట. అయితే వీరిలో రవివర్మతో బోయపాటి మరింత స్పెషల్‌గా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. గతంలో సరైనోడులో కూడా రవివర్మ సాలిడ్ వర్క్ అందించారు. రామ్‌చరణ్‌తో ధృవ సినిమాకి కూడా తాను వర్క్ చేశారు. సో ఇలా అఖండ2లో యాక్షన్ ఎపిసోడ్స్ కూడా వేరే లెవెల్లో బోయపాటి ప్లాన్ చేస్తున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది.

## రెడీ అవుతున్న కింగ్‌డమ్

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ చిత్రాల్లో స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' కూడా ఒకటి. ఈ సినిమాను దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తుండటంతో మూవీపై అంచనాలు భారీగా క్రియేట్ అయ్యాయి. ఇక మూవీనుంచి రిలీజ్ అయిన టీజర్ ప్రేక్షకుల్లో అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. ఈ సినిమాకు సంబంధించి విజయ్ దేవరకొండ తాజాగా ఓ సాలిడ్ అప్డేట్ అయితే ఇచ్చాడు. ప్రస్తుతం 'కింగ్‌డమ్' చిత్ర డబ్బింగ్ పనులు జరుగుతున్నాయని.. ఫస్ట్ హాఫ్ డబ్బింగ్ పూర్తయిందంటూ విజయ్ తన ఇన్‌స్టా స్టోరీలో తెలిపాడు. దర్శకుడు గౌతమ్‌తో విజయ్ దీని గురించి చర్చిస్తున్న ఫోటోను కూడా ఆయన షేర్ చేశాడు. దీంతో ఈ సినిమాపై నెలకొన్న అనుమానాలు తొలగిపోయాయని అభిమానులు అంటున్నారు. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పాత్ర వేరే లెవెల్‌లో ఉండబోతుందని ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమాలో అందాల భామ భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తోంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ప్రొడ్యూస్ చేస్తున్నారు.



## పెద్ది.. స్క్రిప్ట్ అదిరింది

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న 'పెద్ది' మూవీపై ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ అయ్యాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతోంది. ఇక ఇప్పటికే సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో కన్నడస్టార్ శివరాజ్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలోని తన పాత్ర, స్క్రిప్టుపై ఆయన తాజాగా కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. బుచ్చిబాబు డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న సినిమా స్క్రిప్ట్ అద్భుతంగా ఉందని.. తనకు స్క్రిప్ట్ చాలా నచ్చిందని.. తన పాత్ర చాలా స్పెషల్‌గా ఉండబోతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం పెద్ది మూవీపై ఆయన చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ సినిమాలో రామ్‌చరణ్ పాత్ర అల్టిమేట్‌గా ఉండబోతుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ సినిమాలో అందాల భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# ఆ రెంటిమీదే ఆశ..

టాలీవుడ్ బాక్సాఫీస్ పరిస్థితి ప్రస్తుతం నిరాశగా ఉంది. మార్చిలో పలు చిత్రాలు రిలీజ్ అయినా కూడా బాక్సాఫీస్ దగ్గర కేవలం 'కోర్ట్', 'మ్యాడ్ స్క్వేర్' రెండు సినిమాలే ప్రేక్షకులను అలరించి విజయాన్ని అందుకున్నాయి. మిగతా సినిమాలు పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. ఏప్రిల్ నెలలో కూడా పెద్దగా చెప్పుకునేస్థాయి విజయాలు లేవు. ఏప్రిల్ తొలివారం పెద్ద సినిమాలేమీ లేకపోవడంతో రెండోవారంలో నాలుగు సినిమాలు రిలీజ్ అయ్యాయి. జాక్, గుడ్ బ్యాడ్ అగ్లీ, జాట్, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రాలు ఏప్రిల్ రెండోవారం బాక్సాఫీస్ దగ్గర సందడి చేశాయి. ఈ సినిమాల పరిస్థితి ఎలా ఉందంటే.. సిద్దు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య నటించిన యాక్షన్ డ్రామా 'జాక్' బాక్సాఫీస్ దగ్గర ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. హీరో అజిత్‌కుమార్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ తమిళంలో సాలిడ్ వసూళ్లతో దుమ్ములేపుతుంటే.. టాలీవుడ్‌లో మాత్రం కనీస రెస్పాన్స్ తెచ్చుకోలేకపోయింది. బాలీవుడ్ యాక్షన్ హీరో సన్నిడియోల్ నటించిన జాట్.. మిక్సిడ్ రెస్పాన్స్ దక్కించుకున్నా.. తెలుగు ఆడియన్స్ మాత్రం పట్టించుకోలేదు. ప్రదీప్ మాచిరాజు, దీపిక పిల్లి జంటగా నటించిన అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి పరిస్థితి చెప్పుక్కర్లేదు. బాక్సాఫీస్ దగ్గర ఈ సినిమా పెద్దగా గుర్తింపు లేకుండా పోయింది. టాలీవుడ్‌లో ఈవారం రెండు పెద్ద చిత్రాలు రిలీజ్‌కు రెడీ అయ్యాయి.

### ఓదెల 2

స్టార్ బ్యూటీ తమన్నా భాటియా నటిస్తున్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ మూవీని దర్శకుడు సంపత్ నంది ప్రొడ్యూస్ చేశారు. ఈ చిత్ర ట్రైలర్ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలను క్రియేట్ చేసింది. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే, ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు రాబట్టగలదు.



### అర్జున్ సన్నాఫ్ వైజయంతి

నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా లేడీ సూపర్‌స్టార్ విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్న 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేసిన ఈ సినిమా ట్రైలర్‌తో ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఇందులోని ఎమోషన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయితే, ఈ సినిమా సాలిడ్ ఓపెనింగ్స్ అందుకోవడం ఖాయం.

మొత్తంగా చూస్తే, టాలీవుడ్ బాక్సాఫీస్ ఏప్రిల్ నెలను చాలా నెమ్మదిగా స్టార్ట్ చేసింది. ఇప్పటివరకు కోర్ట్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలు మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మిగతా ఏ సినిమా కూడా ప్రేక్షకుల నుంచి ఆదరణ పొందలేదు. మరి ఈవారం రిలీజ్ అవుతున్న 'ఓదెల 2', 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకుని జనాలను థియేటర్లకు రప్పిస్తాయా? అనేది చూడాలి. టాలీవుడ్ బాక్సాఫీస్‌కు ఈ సినిమాలైనా ఊపునిస్తాయని ఆశిద్దాం.

## అదే జోష్‌లో చైతూ...

'తండేల్'తో విజయాన్ని అందుకుని జోరుమీదున్నారు కథానాయకుడు నాగచైతన్య. ఇప్పుడీ జోష్‌లోనే తదుపరి సినిమా కోసం రంగంలోకి దిగారు. ఆయన నటిస్తున్న ఈ 24వ చిత్రాన్ని 'విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్ కలిసి బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. ఈ చిత్ర కొత్త షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన భారీ సెట్‌లో నాయకానాయికలతోపాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఈ షెడ్యూల్ దాదాపు 15రోజుల పాటు సాగనున్నట్లు తెలిసింది. హారర్, ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న మిథికల్ థ్రిల్లర్ ఇది. ఇందులో చైతన్య మునుపెన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమాకి సంగీతం: అజనీశ్ లోకానాథ్, కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: షామ్ దత్.

